APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శుక్రవారం | 21 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 80 | పేజీలు : 12 | వెల : 5/-



## దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి మావద్ద లేరు

2 లో..



## గవర్నర్లు, రాష్ట్రపతికి గడవు విధించలేం

- గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం
- సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు

న్యూఢిల్లీ- నీలగిరివార్త :

గవర్నర్,రాష్ట్రపతి అధికారాలపై భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించటం తగదని స్పష్టం చేసింది. కారణం చెప్పకుండా గవర్నర్‌లు బిల్లులను వెనక్కి పంపలేరని తెలిపింది. బిల్లును నిరవధికంగా నిలిపివేసే అధికారం గవర్నర్‌కు లేదని కూడా తేల్చి చెప్పింది. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపితేనే రాష్ట్రపతి చర్యలు తీసుకోగలరని చెప్పింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు విచక్షణాధికారం ఉందని వెల్లడించింది. తన ముందుకు వచ్చిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడం, అభిప్రాయాలతో తిరిగి పంపడం, బిల్లును పరిశీలించి సూచనలు ఇవ్వడం వంటివి మాత్రమే చేస్తారని తెలిపింది. రాష్ట్ర పరిపాలనలో తుది అధికారం ఎన్నుకోబడిన మంత్రివర్గానిదేనని స్పష్టం

మిగతా 2వ పేజీలో..



## అమెరికా అభివృద్ధిలో వలసదారుల పాత్ర ఎనలేనిది

**టెక్ రంగంలో వారి పాత్ర అద్భుతం: సుందర్ పిచాయ్**

న్యూఢిల్లీ- నీలగిరివార్త :

అమెరికాలో సృజనాత్మకతకు వలసదారులు చోదకశక్తిగా ఉన్నారని ఆల్ఫబెట్ (గూగుల్ మాతృసంస్థ) సీఈఓ సుందర్ పిచాయ్ ప్రశంసించారు. టెక్ రంగంలో వలసదారుల పాత్ర అద్భుతమని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతుదారులు హెచ్-1బీ వీసా విధానం రద్దుకు

మిగతా 2వ పేజీలో..



## భారత్‌కు అధునాతన అమెరికా జావెలిన్ క్షిపణి

**అమెరికాతో 93 మిలియన్ డాలర్ల ఆయుధ ఒప్పందం**

వాషింగ్టన్- నీలగిరివార్త డెస్క్:

భారత్-అమెరికాల మధ్య కీలకమైన రక్షణ ఒప్పందం కుదిరింది. దీంతో అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ మన దేశానికి అందనుంది. రష్యాతో పోరులో ఉక్రెయిన్‌కు వరంలా వచ్చిన ఈ ఆయుధానికి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన ఆదరణ ఉంది. భుజం మీద నుంచి గురిపెట్టి

మిగతా 2వ పేజీలో..

## దేశవ్యాప్తంగా సన్నబియ్యం!





- కేంద్రమంత్రికి సిఎం రేవంత్ సూచన
- పరిశీలిస్తామన్న మంత్రి ప్రహ్లాద్ జోషి

హైదరాబాద్- నీలగిరివార్త :

దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల్లో వినియోగదారులకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గురువారం ఉదయం హోటల్ తాజ్‌కృష్ణలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు తినే బియ్యాన్ని

మిగతా 2వ పేజీలో..

## అయిపోయినట్టేనా?



- చివరికొచ్చిన ఫిరాయింపు ఎమ్మెల్యేపై విచారణ
- పోచారం, అరికెపూడితో ముగిసిన వాదనలు
- దానం, కడియంలకు మరోమారు నోటీసులు
- స్పీకర్ చేతిలో పదిమంది ఎమ్మెల్యే భవిష్యత్

హైదరాబాద్- నీలగిరివార్త :

సుప్రీంకోర్టు మరో నాలుగు వారాల గడువు ఇవ్వడంతో పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు జారీ చేశారు. గురువారం పోచారం శ్రీనివాసరెడ్డి, అరికెపూడి గాంధీలను విచారించారు. పదిమందిలో ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం ఇప్పటి వరకు అఫిడవిట్‌లు దాఖలు చేయని పరిస్థితి. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి.. స్పీకర్ నోటీసులకు స్పందించని విషయం తెలిసిందే.



దీంతో వారిరువురికి స్పీకర్ మరోసారి నోటీసులు జారీ చేశారు. అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేశారు. ఇక.. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కుంటున్న ఎమ్మెల్యేల విచారణ గురువారంతో ముగిసింది. కేసు విచారణ ఆలస్యంపై సుప్రీం సీరియస్ అవడంతో పాటు నాలుగు వారాలు గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణలో వేగం పెంచాలని అసెంబ్లీ స్పీకర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండో విడత విచారణలో భాగంగా నలుగురు ఎమ్మెల్యేలను విచారణకు పిలిచారు. ఉదయం ఎమ్మెల్యేల విచారణ మొదలైంది. పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ జగదీశ్ రెడ్డి

మిగతా 2వ పేజీలో..

## పెట్టుబడులకు హైదరాబాద్ వేదిక

**తెలంగాణ నార్త్ ఈస్ట్ టెక్నో కల్చరల్ ఫెస్టివల్‌లో రేవంత్**

హైదరాబాద్- నీలగిరివార్త :

పెట్టుబడులకు హైదరాబాద్ వేదికగా మారిందని, తాము పక్క రాష్ట్రాలతో కాకుండా దుబాయ్, సింగపూర్ లాంటి దేశాలతో పోటీ పడతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ వేదికగా 6 రోజుల పాటు రెండు విడతలుగా జరిగే

మిగతా 2వ పేజీలో..




## బీహార్ సిఎంగా నితీశ్ దస్‌కత్!

- పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం
- 27మంది సభ్యులతో మంత్రివర్గం కూర్పు
- ప్రమాణం చేయించిన బీహార్ గవర్నర్
- హాజరైన ప్రధాని మోడీ, అమిత్ షా, చంద్రబాబు



పాట్నా- నీలగిరివార్త :

బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

మిగతా 2వ పేజీలో..

## అందింది నివేదిక!

- స్థానిక రిజర్వేషన్లపై ప్రభుత్వానికి రిపోర్ట్
- డిసెంబర్ 11లోపు నోటిఫికేషన్‌కు ఛాన్స్
- పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి



హైదరాబాద్- నీలగిరివార్త :

పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పంచాయతీలు, వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు 50 శాతం మించకుండా సిఫారసు చేసింది. డెడికేటెడ్ కమిషన్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయనుంది. ఈనెల 24న హైకోర్టు విచారణకు ముందే రాష్ట్ర ప్రభుత్వం ఈ పక్రియను పూర్తి చేయనుంది. ఈనెల 24 లేదా 25న షెడ్యూల్ ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. 12,733 పంచాయతీ, 1,12,288 వార్డుల్లో డిసెంబరు 16 వరకు మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు పూర్తి చేసేలా కసరత్తు చేస్తోంది. ఇదిలావుంటే

మిగతా 2వ పేజీలో..



## కేటీఆర్‌ది అభివృద్ధి ఫార్ములా రేవంత్‌ది ప్రతీకార ఫార్ములా..

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవన్‌కుమార్ విమర్శలు
- ప్రతిపక్షాలపై ప్రభుత్వం రాజకీయ దాడిగా అభివర్ణన
- ప్రజాస్వామ్య సంస్థలను దుర్వినియోగం చేయడమే
- తెలంగాణ ఆశయాలకు అవమానకరమని ఆవేదన
- చివరకు సత్యమే గెలుస్తుందని ఎమ్మెల్సీ దాసోజు ధీమా

ఫార్ములా-ఈ కేసు పూర్తిగా కల్పితం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత ప్రతీకార నాటకంగా ఎమ్మెల్సీ శ్రవణ్ దాసోజు తీవ్రంగా ఖండించారు.

2 లో..



## ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల ఘటన

- శ్రీనగర్‌లో మరో నలుగురిని అరెస్ట్ చేసిన ఎన్ఐఏ

2 లో..



## రాజమౌళి సినిమాలను బహిష్కరించాలి

- సినీ దర్శకుడి వ్యాఖ్యలపై రాజాసింగ్ గరం
- నమ్మకం లేని వ్యక్తి సినిమాలు చూడొద్దని పిలుపు

2 లో..

## సిగాచి మృతుల కుటుంబాలకు ధోకా

- వారికి ఇస్తాన్న కోటి పరిహారం ఏమైంది
- డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వకుండా కాలయాపన
- సిగాచి యాజమాన్యానికి ఏజెంట్లుగా అధికారులు
- తక్షణం ఆదుకోవాలంటూ సిఎంకు హరీష్ రావు లేఖ

హైదరాబాద్- నీలగిరివార్త :

సిగాచి బాధితులకు ఇస్తామన్న కోటి పరిహారం హామీ ఏమైందని ప్రశ్నిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. నాలుగు నెలలు గడిచినా సిగాచి బాధితులకు పరిహారం అందక పోవడంతో.. ప్రభుత్వ నిర్లక్ష్యంపై హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఇచ్చింది 26 లక్షలే.. ప్రభుత్వం బాకీ పడింది 74 లక్షలు.. ఇది ముఖ్యమంత్రి మాట తప్పడం కాదా? అని హరీశ్ రావు నిలదీశారు. కార్మికులకు రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్





డబ్బులను కూడా ప్రభుత్వం ఇప్పించే నష్టపరిహారంలో చూపించడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి నిస్సిగ్గుగా బాధితులకు రూ. 40 నుండి 50 లక్షలు అందించాం అని ప్రకటించడం అత్యంత శోచనీయం అన్నారు.. చికిత్స ఖర్చులను పరిహారంలో కోత

మిగతా 2వ పేజీలో..

## టెన్త్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం

- బండి సంజయ్‌పై కేసు కొట్టివేసిన హైకోర్టు
- అభిమానుల్లో వెల్లువెత్తిన హర్షం
- మరో కేసులో నాంపల్లి కోర్టుకు హాజరైన బండి

2 లో..



## ఐఐటీ రామయ్యకు నిండు నూరేళ్లు

- అక్షరమే ఆయుధంగా విద్యార్థుల జీవితాల్లో వెలుగునింపిన విద్యావేత్త
- తెలంగాణ ఉద్యమ కారుడిగా నేటి తరానికి ఒక స్ఫూర్తి ప్రదాత.
- చుక్కా రామయ్య నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించిన కేటీఆర్
- రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ఐఐటీ కలలు నెరవేర్చిన విద్యావేత్త చుక్కా రామయ్య శత వసంతాలు పూర్తిచేసుకున్న వేళ శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. విద్యా సేవలకు ప్రసిద్ధి చెందిన రామయ్యను నేతలందరూ అభినందించారు. లక్షలాది మంది విద్యార్థుల ఐఐటీ కలను నేరవేర్చి ఇంటి పేరునే ఐఐటీ రామయ్య గా మలుచుకున్న చుక్కా రామయ్య శత జన్మదినోత్సవం వేళ ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. వందేళ్లు

మిగతా 2వ పేజీలో..

# దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి మావద్ద లేరు

**హైకోర్టుకు తెలిపిన పోలీసులు**



**అమరావతి- నీలగిరివార్త :** మావోయిస్టు నాయకులు దేవజీ, మల్లా రాజిరెడ్డి కోర్టులో హాజరు పర్చాల్సిందిగా కోరుతూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో పిటిషనర్లు చేసిన అభ్యర్థనపై కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విచారణలో భాగంగా, దేవజీ, మల్లా రాజిరెడ్డి తమ అదుపులో లేరని పోలీసులు హైకోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నాయి. అలాగే, అరెస్ట్ చేసిన మావోయిస్టులను సంబంధిత మేజిస్ట్రేట్ ఎదుట నియమిత విధానంలోనే హాజరుపర్చినట్లు కూడా పోలీసులు వివరణ ఇచ్చారు. అయితే, మావోయిస్టు నేతలు తమ అదుపులో ఉన్నారని పోలీసులు ముందుగా ప్రెస్ స్టేట్మెంట్ రిలీజ్ చేశారని పిటిషనర్ వాదించారు. దీనిపై స్పందించిన పిటిషనర్ తరఫు న్యాయవాది, ఆ ప్రెస్ స్టేట్మెంట్‌ను కోర్టు ముందు సమర్పిస్తామని వెల్లడించారు.

# ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల ఘటన

**శ్రీనగర్‌లో మరో నలుగురిని అరెస్ట్ చేసిన ఎన్ఐఎ**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లతో సంబంధం ఉన్న మరో నలుగురు నిందితులను ఎన్ఐఎ పట్టుకుంది. దీంతో ఈ దాడితో సంబంధం ఉన్న మొత్తం అరెస్టులు 6కి పెరిగాయి. నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట దగ్గర జరిగిన పేలుడు ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ ముమ్మరంగా దర్యాప్తు సాగిస్తోన్న సంగతి తెలిసిందే. జిల్లా సెషన్స్ జడ్జి, పాటియాలా హౌస్ కోర్టు జారీ చేసిన ఆర్డర్ల మేరకు నలుగురు నిందితులను జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారిని జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామాకు చెందిన డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనై, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌కు చెందిన డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోకు చెందిన డాక్టర్ షాహీన్ సయీద్ ఇంకా, జమ్మూ కాశ్మీర్‌లోని షోపియన్‌కు చెందిన ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగేగా గుర్తించారు.

# అందింది నివేదిక!

మొదటిపేజీ తరువాయి..

వచ్చే నెల డిసెంబర్ 11వ తేదీ లోపు పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. గురువారం కామారెడ్డి జిల్లా భిక్కనూరులో జరిగిన సభలో ఆమె మాట్లాడారు. అనంతరం మండలంలోని బస్వాపూర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ముందుగా గ్రామ పంచాయతీలకు, తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు ముందుగా నిర్వహించకపోతే మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులు ల్యాప్స్ అవుతాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న రిజర్వేషన్ల ప్రకారమే 27 శాతం బీసీ రిజర్వేషన్లతో ముందుకు పోతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు.

# సిగాచి మృతుల కుటుంబాలకు ధోకా

మొదటిపేజీ తరువాయి..

విధించడం అమానవీయం. ఆచూకీ దొరకని 8 మందికి డెత్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం దుర్మార్గం. సిగాచి యాజమాన్యానికి అధికారులు ఏజెంట్లుగా మారారు. బాధితులను చీదరించుకోవడం దారుణం. కేంద్రం ప్రకటించిన రూ. 2 లక్షలు ఇప్పించే సోయి రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? హైకోర్టు మొట్టికాయలు వేసినా యాజమాన్యాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదు? తక్షణమే కోటి పరిహారం చెల్లించాలి.. లేదంటే బీఆర్ఎస్ పక్షాన ఉద్యమిస్తాం అని హరీశ్ రావు హెచ్చరించారు.

# ఐఐటీ రామయ్యకు నిండు నూరేళ్లు

మొదటిపేజీ తరువాయి..

దాటినా ఆ ఉత్సాహం, ఆ క్రమశిక్షణ, ఆ నిరాడంబరత్వం ఏమాత్రం చెక్కుచెదరని రామయ్య అక్షరమే ఆయుధంగా మలిచి ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపిన గురువులుగా నిండునూరేళ్ల ఆయుష్షును పూర్తి చేసుకోవడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. 1925 నవంబర్ 20న జనగామ జిల్లాలోని పాలకుర్తి మండలం, గూడూరు గ్రామంలో జన్మించిన చుక్కారామయ్య సామాజిక సంస్కర్త గా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమ కారుడిగా నేటి తరానికి ఒక స్ఫూర్తి ప్రదాత. విద్యార్థి దశలోనే నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దురాగతాలకు, సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమ నేపథ్యం ఆయన సొంతం.

# కేటీఆర్‌ది అభివృద్ధి ఫార్ములా..
# రేవంత్‌ది ప్రతీకార ఫార్ములా..

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవన్‌కుమార్ విమర్శలు
- ప్రతిపక్షాలపై ప్రభుత్వం రాజకీయ దాడిగా అభివర్ణన
- ప్రజాస్వామ్య సంస్థలను దుర్వినియోగం చేయడమే
- తెలంగాణ ఆశయాలకు అవమానకరమని ఆవేదన
- చివరకు సత్యమే గెలుస్తుందని దాసోజు ధీమా

**హైదరాబాద్, నీలగిరివార్త :** ఫార్ములా–ఈ కేసు పూర్తిగా కల్పితం, కక్ష సాధింపు రాజకీయ ఎత్తుగడగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూపొందించిన "వ్యక్తిగత ప్రతీకార నాటకం"గా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు తీవ్రంగా ఖండించారు. ఇది కేటీఆర్ వ్యక్తిత్వహననం చేయాలనే ఉద్దేశంతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని ఆయన మండిపడ్డారు. ఈ కేసు చట్టపరమైన స్థిరత్వం, వాస్తవ ఆధారాలు, సాక్ష్యాలు లేని పక్కా కుట్రగా ఆయన అభివర్ణించారు. "ఇది చట్టం కాదు. ఇది న్యాయం కాదు. ఇది రేవంత్ రెడ్డి రాసిన ప్రతీకార స్క్రిప్ట్. ఆయనే దీనికి దర్శకుడు, నిర్మాత, నటుడు" అని వ్యాఖ్యానించారు. బ్రాండ్ హైదరాబాద్‌ను నిర్మించి, తెలంగాణను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దిన నాయకుడిపై దాడి చేయడానికి ప్రజాస్వామ్య సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఫార్ములా–ఈ తెలంగాణకు పెట్టుబడులు, ఉపాధి, ఈవీ ఇన్నోవేషన్‌ను తీసుకురావాలనే ఉద్దేశంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా అంతర్జాతీయ ఈవీ పెట్టుబడులు, భారీ యువత ఉపాధి, అర్బన్ మొబిలిటీ అభివృద్ధి, హైదరాబాద్ గ్లోబల్ బ్రాండింగ్ సాధ్యమయ్యాయని గుర్తుచేశారు. కానీ ప్రపంచం మెచ్చిన ఈ ఈవెంట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు స్కాండల్‌గా మార్చడం తెలంగాణ ప్రజల గౌరవంపై దాడి చేయడమే అని అన్నారు. "ప్రపంచ స్థాయి ఈవెంట్‌ను రేవంత్ రెడ్డి గల్లీ స్థాయి రాజకీయాలుగా మార్చారు. ఇది హైదరాబాద్‌కు, యువతకు, తెలంగాణ ఆశయాలకు అవమానం" అని విమర్శించారు. ప్రజల దృష్టిని ప్రభుత్వ వైఫల్యాల నుండి మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు కేసులను ఆయుధంగా మార్చుతోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలైన పరిపాలనా పతనం, నిర్లక్ష్య రుణభారం, పెరుగుతున్న అప్పులు, వాగ్దానాల ఉల్లంఘన, కూలిపోతున్న పాలన నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఈ డ్రామా చేస్తున్నారని తెలిపారు. "పరిపాలన పట్టులేని లేని ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు సృష్టిస్తుంది. దృష్టి లేని నాయకుడు వ్యక్తిత్వ హత్య చేస్తాడు" అని వ్యాఖ్యానించారు. కేటీఆర్ పారదర్శకత, దూరదృష్టి, అంకితభావంతో పనిచేశారని, హైదరాబాద్‌ను గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చినందుకే ఆయనను లక్ష్యంగా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కేటీఆర్ కృషిని ఎలాంటి కుట్రలు తుడిచిపెట్టలేవని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని, ఈ కల్పిత కేసు కోర్టుల్లో



నిలబడదని తెలిపారు. "తెలంగాణ ప్రజలు స్క్రిప్ట్ చేసిన అబద్ధాలను నమ్మరు. సత్యమే గెలుస్తుంది" అని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేస్తూ, తెలంగాణ సత్యం, న్యాయం, స్వాభిమానం మీద నిర్మితమైందని, ద్వేషం, ప్రతీకారం మీద కాదని అన్నారు. తప్పుడు కేసులు పాలనకు ఆయుధాలైతే ప్రజాస్వామ్యం కూలిపోతుందని హెచ్చరిస్తూ, సత్యం, న్యాయం, గౌరవం కోసం తెలంగాణ ప్రజలు నిలబడాలని డా. శ్రవణ్ దాసోజు విజ్ఞప్తి చేశారు.

# 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం

**బండి సంజయ్‌పై కేసు కొట్టివేసిన హైకోర్టు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. గతంలో కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును గురువారం నాడు హైకోర్టు కొట్టేసింది. 2023లో 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై ఈ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇందులో బండి సంజయ్ పేరును ప్రధాన నిందితుడిగా కమలాపురం పోలీసులు చేర్చారు. రాజకీయ కక్షల కారణంగానే ఈ కేసు నమోదు చేశారని హైకోర్టుకు బండి సంజయ్ న్యాయవాది తెలిపారు. కేసు నమోదులో సరైన సెక్షన్లు కానీ.. దర్యాప్తులో పూర్తి వివరాలు కానీ లేవని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ కేసును కొట్టేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే బండి సంజయ్ గురువారం నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గతంలో తనపై నమోదైన పలు కేసుల నేపథ్యంలో విచారణ కోసం కోర్టు వెళ్లారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ పని చేసిన విషయం తెలిసిందే. ఆ



సమయంలో నల్గొండలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అలాగే హుజూర్‌నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల లో బండి సంజయ్ కాన్వాయ్‌పై బీఆర్ఎస్ నేతలు రాళ్ల దాడి చేశారు. నాటి ఘటనల్లో బండి సంజయ్‌పై పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగానే కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. అయితే, విచారణ అనంతరం జనవరి 7వ తేదీకి ఈ కేసును న్యాయమూర్తి వాయిదా వేశారు.

# రాజమౌళి సినిమాలను బహిష్కరించాలి

- సినీ దర్శకుడి వ్యాఖ్యలపై రాజాసింగ్ గరం
- దేవుళ్ల పేరిట సినిమాలు ఎందుకంటూ ఆగ్రహం
- నమ్మకం లేని వ్యక్తి సినిమాలు చూడొద్దని పిలుపు

**హైదరాబాద్- నీలగిరివార్త :** రాజమౌళి ప్రతి సినిమాను హిందూ సమాజం బహిష్కరించాలని ఎమ్మెల్యే రాజాసింగ్ పిలుపునిచ్చారు. ఇటీవల ఓ ఈవెంట్‌లో భాగంగా రాజమౌళి చేసిన వ్యాఖ్యలపై తాజాగా రాజాసింగ్ స్పందించారు. ప్రస్తుతం డైరెక్టర్ రాజమౌళికి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోందన్నారు.. తన అమ్మానాన్నలకు హనుమంతుడిపై విశ్వాసం ఉంది కానీ.. తనకు లేదని రాజమౌళి అన్న మాటలను రాజాసింగ్ గుర్తు చేశారు. నీకు విశ్వాసం లేదు కానీ.. అదే ధర్మం, దేవుళ్లపై సినిమాలు



చేసి.. రూ. కోట్లల్లో సంపాధించుకున్నావు కదా..? అని ప్రశ్నించారు. అసలు నీ ప్లాన్ ఏంది..? ఇప్పుడు వారణాసి పేరుతో మహేష్‌బాబును పెట్టి మరో సినిమా తీస్తున్నావ్.. ఈ మూవీ ప్రమోషన్‌లో భాగంగా ఈ వ్యాఖ్యలు చేశావా? అని నిలదీశారు. లేదా నువ్వు నిజంగానే నాస్తికుడివా..? ఓ సారి డిక్లేర్ చేయ్యాలని డిమాండ్ చేశారు. అసలు నీ తప్పేం లేదు.. అసలు తప్పు హిందులదే అన్నారు. నీలాంటి నీశ్చపు డైరెక్టర్లను హిందువులు కనుగొనలేక పోతున్నారన్నారు. ధర్మం పట్ల, హిందూ దేవుళ్ల పట్ల నమ్మకం లేని రాజమౌళి సినిమాలు హిందువులు ఎందుకు చూడాలని రాజాసింగ్ నిలదీశారు.

# పెట్టుబడులకు హైదరాబాద్ వేదిక

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ నార్త్ ఈస్ట్ టెక్నో కల్చరల్ ఫెస్టివల్‌ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావ్, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ వివిధ రంగాల్లో దూసుకుని పోయేలా కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని అన్నారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి గౌరవ అతిథిగా హాజరయ్యారు. తెలంగాణతో పాటు పాటు 8 ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 600 మంది పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 21, 22 తేదీల్లో మొదటి దశ ఫెస్టివల్‌లో సినిమాలు, సాహిత్యం వంటి అంశాలపై సెమినార్లు, చర్చా గోష్టిలు, ప్రదర్శనలు ఉంటాయని, 25 నుంచి 27 వరకు సాగే 2వ విడతలో ఆరోగ్యం, సాంకేతికత వంటి అంశాలపై చర్చలు ఉంటాయని చెప్పారు.




# గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించలేం

మొదటిపేజీ తరువాయి..

చేసింది. ఒక రాష్ట్రంలో రెండు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉండవని, ప్రభుత్వం ఒక్కటే ప్రధాన నిర్ణయాధికారి అని తేల్చి చెప్పింది. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో న్యాయస్థానం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించటంపై ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌పై స్పందిస్తూ సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది. రాష్టర శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలపై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది. గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. బిల్లులకు సమ్మతి తెలియజేయడం, కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం, బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం. ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కాదని అభిప్రాయపడ్డారు. గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపారు.

# బీహార్ సిఎంగా నితీశ్ దస్‌కత్!

మొదటిపేజీ తరువాయి..

తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

# అమెరికా అభివృద్ధిలో వలసదారుల పాత్ర ఎనలేనిది

మొదటిపేజీ తరువాయి..

పట్టుబడుతున్న నేపథ్యంలో ఆల్ఫబెట్ సీఈఓ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా టెక్ రంగంలో వలసదారుల పాత్రపై ఆల్ఫబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ బీబీసీ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'టెక్ రంగం అభివృద్ధి చెందిన తీరును మీరు ఓసారి గమనించండి..ఇందులో వలసదారుల పాత్ర చాలా గొప్పది' అని అన్నారు. హెచ్–1బీ వీసాలో లోపాలను సరిదిద్దేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. ప్రతిభావంతులను అమెరికాకు తీసుకొచ్చే విధంగా మార్పులు ఉంటాయని తాను భావిస్తున్నట్టు తెలిపారు. పైచదువుల కోసం అమెరికాకు వెళ్లిన సుందర్ పిచాయ్.. హెచ్–1బీ వీసాతోనే తన కెరీర్‌ను ప్రారంభించారు. ఆర్థిక, సాంకేతిక రంగాల్లో అభివృద్ధికి వలసలు అవసరమని కూడా గతంలో ఓసారి స్పష్టం చేశారు. ఇక టెక్ రంగ వ్యాపార వేత్తలకు రాజకీయ ప్రాముఖ్యత పెరుగుతుండటంపై ఎదురైన ప్రశ్నలకు కూడా సీఈఓ సుందర్ పిచాయ్ స్పందించారు. ట్రంప్ ప్రమాణస్వీకారంలో పలువురు టెక్ రంగ నిపుణులు పాల్గొనడంపై మాట్లాడారు. 'ఏఐ సాంకేతికత ఎంతో అద్భుతమైనది. ఇది ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది. జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా కూడా ఏఐకి ఎంతో ప్రాధాన్యం ఉంది. సమాజానికి ఏఐతో ప్రయోజనాలు కలిగేలా ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి. సాంకేతికత దుర్వినియోగమయ్యే ముప్పుపై ప్రభుత్వంతో కలిసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆలోచించాలని ఆయన అన్నారు.

# భారత్‌కు అధునాతన అమెరికా జావెలిన్ క్షిపణి

మొదటిపేజీ తరువాయి..

ప్రయోగించే ఈ మిసైల్.. కొన్ని వందల సంఖ్యలో రష్యన్ ట్యాంకులను పేల్చేసింది. ఈ క్రమంలో అమెరికాతో 93 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను భారత్‌కు విక్రయించేందుకు అగ్రరాజ్యం ఆమోదించింది. జావెలిన్ ట్యాంక్ విధ్వంసకర క్షిపణిని భుజంపై నుంచి శత్రు ట్యాంకుల పైకి గురిపెట్టి ప్రయోగించవచ్చు. దీనిలో 3.7 అడుగుల క్షిపణి, డిస్పోజబుల్ లాంఛ్ ట్యూబ్, కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటాయి. వాస్తవానికి ట్యాంక్ విధ్వంసకర ఆయుధాన్ని ప్రయోగించిన ప్రదేశం నుంచి పొగ, వేడి వెలువడతాయి. ప్రత్యర్థులు హీట్ సెన్సర్లతో వాటిని గుర్తిస్తారు. కానీ, జావెలిన్‌లో తొలుత ట్యూబ్ నుంచి ఓ మోటర్ క్షిపణిని బయటకు కొంతదూరం విసురుతుంది. ఆ తర్వాత క్షిపణి మోటార్ పనిచేయడం మొదలుపెట్టి లక్ష్యం వైపు దూసుకెళుతుంది.

# దేశవ్యాప్తంగా సన్నబియ్యం!

మొదటిపేజీ తరువాయి..

సరఫరా చేస్తేనే సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలాగే కేంద్రం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ అంశాన్ని పరిశీలించాలని కేంద్రమంత్రి కోరారు. అవసరమైతే అధ్యయనం చేసి తగు నిర్ణయం తీసుకోవాలని వినతి చేశారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. పూర్తిస్థాయి అధ్యయనం తర్వాత పరిశీలించి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణిపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు.

# అయిపోయినట్టేనా?

మొదటిపేజీ తరువాయి..

కేసును స్పీకర్ విచారించారు. ఇరు వర్గాల వాదనలను స్పీకర్ విన్నారు. అలాగే మధ్యాహ్నం అరికెపూడి గాంధీ వర్సెస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కేసు విచారించారు. వీరి విచారణతో మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తి అవుతుంది. మరోవైపు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ పెద్దలను కలవనున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ ముగియనున్నప్పటికీ ఇప్పటి వరకు దానం అఫిడవిట్లు దాఖలు చేయలేదు. విచారణకు హాజరైతే వేటు పడుతుందని దానం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శుక్రవారం
21.11.2025

# ఆదిభట్ల శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కాంటెస్ట్ ప్రోగ్రాం కిట్ల పంపిణీ

**హైదరాబాద్ నీలగిరి వార్త :**

ఆదిభట్ల లోని శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కాంటెస్ట్ ప్రోగ్రాంలో ఎంపికైన 213 మంది విద్యార్థులకు నాసా కిట్లను పంపిణీ చేశామని దిల్సుక్నగర్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం, టి. సతీష్ తెలిపారు .ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ కే రామ్మోహన్ రావు ప్రొఫెసర్ శ్రీ హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో విజ్ఞాన శాస్త్రం సాంకేతిక రంగాలలో నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. నాసా కాంటెస్ట్ కు ఎంపిక కావడం గర్వకారణం అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఇంకా పెద్ద విజయాలను సాధించాలని సూచించారు.అనంతరం ఎంపికైన 213 మంది విద్యార్థులకు నాసా కిట్లును అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ, వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్స్ రవికుమార్, పుల్లారావు. శ్రీ చైతన్య పాఠశాల ఆదిభట్ల ప్రిన్సిపల్ సతీష్, హుస్సేన్, వైస్ ప్రిన్సిపల్స్ చంద్రశేఖర్, వాహిని డీన్లు మహిపాల్ ,సాయికుమార్,ఏవోలు వెంకటేశం, ఇస్మాయిల్.ఇన్చార్జులు మరియు దిల్సుఖ్నగర్ జోన్ నాసా మెంటర్ సంతోష్. నాసా ఇన్చార్జిలు సైదులు, శ్రావణ్. ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అన్నం పరబ్రహ్మ స్వరూపం

- ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను కలిగి ఉండాలి.
- తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్

**తాండూరు,నవంబర్20నీలగిరి వార్త:**

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న, అన్నం పరబ్రహ్మ స్వరూపమని తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ పేర్కొన్నారు. గురువారం తాండూర్ లోని కట్ట మైసమ్మ ఆలయంలో, చివరి కార్తీక మాసాన్ని పురస్కరించుకొని, ఆలంపల్లి ప్రకాష్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, విఠల్ నాయక్,మాజీ కౌన్సిలర్ నీరజబాల్ రెడ్డిలు అన్నదాతను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విట్టల్ నాయక్ మాట్లాడుతూ కట్ట మైసమ్మ తల్లి మహా మహిమగల దేవతాన్ని భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే దైవమని అన్నారు.గత 3 సంవత్సరాల నుంచి ఆదర్శనగర్ లోని కట్టమైసమ్మ ఆలయంలో అన్నదానం చేస్తున్న ప్రకాష్ కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ప్రతి ఒక్కరూ ప్రకాష్ ను ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతను అలవర్చుకోవాలని తెలిపారు. కనీసం వారానికి ఒక రోజైనా ఆలయ సన్నిధిలో గడపాలని అన్నారు. నీ మతం నా మతం గొప్పది అంటూ వివాదాలకు పోకుండా, అన్ని మతాలకతీతంగా భగవంతుని పూజించాలని స్పష్టం చేశారు. ముస్లిం లో అల్లాను పూజిస్తారు. క్రైస్తవులు జీసస్ ను ప్రార్థిస్తారు కానీ హిందువులు మాత్రం అన్ని మతాలను దైవంగా భావిస్తారని స్పష్టికరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.


అన్నదాతను సన్మానం చేస్తున్న దృశ్యం

# ప్రాణం తీసిన రాంగ్ రూట్

సాయిబాబా నగర్ సిగ్నల్ దగ్గర రోడ్డు ప్రమాదం

రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి

**నీలగిరి ప్రతినిధి**

**( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**



సూరారం పోలీస్ స్టేషన్ పరిధి సాయిబాబా నగర్ సిగ్నల్ దగ్గర రోడ్డు ప్రమాదంజరిగింది. ప్రమాదం లో అక్కడికక్కడే చనిపోయిన యువకుడు. మృతుడు చింతల్ కు చెందిన శ్రీనివాస్ గా గుర్తించిన పోలీసులు. మృతుడు సూరారం నుండి కుత్బుల్లాపూర్ వైపు రాంగ్ రూట్లో రావడంతో ఎదురుగా వస్తున్న డి సి ఎం డీ కొట్టింది. దాంతో శ్రీనివాస్ అక్కడి కక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ చౌరస్తాలో ఈ సంవత్సరం ఇది ఆరో ప్రమాదం 6 మంది చనిపోయారు, పలువురికి గాయాలు అయ్యాయి, అయినప్పటికీ కనీస జాగ్రత్త తీసుకొని అధికారులు, ఇప్పటికైనా అధికారులు స్పందించి, సాయిబాబా నగర్ చౌరస్తా దగ్గర చౌరస్తా లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరారు.

## శబరి మలై కు ద్రోణచారీ గురు స్వామి (23) వ పడి

సాగనంపిన డాక్టర్ మునీర్, హుస్సేన్, లక్ష్మణ్ గ్రామీణ వైద్యు లు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ నవంబర్ 20**

సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మిర్యాలగూడ మండల అధ్యక్షులు బందనకంటి ద్రోణాచారి గురుస్వామి (23) పడి సంఘ సభ్యులు 41 రోజులు అయ్యప్ప (పవిత్ర) దీక్ష తీసుకొని ఇరుముడి కట్టుకొని శబరిమలై కి బయలుదేరుతుండగా గ్రామీణ వైద్యులు పూలమాలవేసి ఆ శబరి షు ని ఆశీస్సులు పొందాలని అన్నారు. అనంతరం స్వామివారికి మొక్కు లు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు జనయిత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎండి మునీర్, హుస్సేన్, మచ్చ లక్ష్మణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# బాలలు భయాన్ని వీడి ప్రశ్నించడం నేర్చుకోవాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బాలలు భయాన్ని వీడి ప్రశ్నించడం నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ యూనిట్, డాన్బాస్కో ఎన్.జీ.ఓ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాకథాన్ ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కాశీబుగ్గ నుండి ఓ సిటీ గ్రౌండ్స్ వరకు జరిగిన ఈ ర్యాలీలో పాఠశాలలు, బాలల సంరక్షణ సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం ఓ సిటీ గ్రౌండ్స్ లో జరిగిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలు అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారని, వాటి నుండి బయట పడాలంటే వారి భయాన్ని వదిలి గొంతెత్తి ప్రశ్నించడం అల వాటు చేసుకోవాలని తెలిపారు. అంతేకాక ప్రతీ పిల్లవాడు ఆరోగ్య కరమైన, ఆహ్లాద కరమైన జీవితాన్ని గడపాలని ఆకాం క్షించారు. బాలలు వారి హక్కుల పట్ల అవగాహన కలిగి ఉంటూనే బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. పాఠ శాలల్లో వారు ఎదుర్కుంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు అందు బాటులో ఉన్న పిర్యాదుల పెట్టెలను ఉపయోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, మాట్లాడుతూ బాలలు ఎదుర్కుం టున్న సమస్యల పరిష్కారానికి జిల్లా బాలల సంరక్షణ యూనిట్లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు పనిచేస్తున్నాయని, అత్యవసర సహాయం




కోసం 1098 కు ఫోన్ చేసి సంప్రదించి వారి సమస్యలకు పరిష్కారాన్ని పొందాలని కోరారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కరబర్చిన వారికి కలెక్టర్, ఆదనవు కలెక్టర్ లు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి సాంబశివరావు, జిల్లా యువజన, క్రీడాల అధికారి అనిల్, జిల్లా బాలల సంక్షేమ అధికారి ఉమా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వసుధ, సభ్యులు మధు, షాహెదా, సుజాత, మండల విద్యా అధికారి వెంకటేశ్వర రావు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ కల్పన,డాన్బాస్కో ఎన్. జీ. ఓ కోఆర్డినేటర్ సంతోష్, షేర్ ఎన్. జీ. ఓ కోఆర్డినేటర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఆరేపల్లి సమీపంలోని రిలీఫ్ ఆస్పత్రిలో దారుణం





పక్షవాతం సమస్యతో ఆస్పత్రిలో చేరిన రోగి బంగారం అపహరణ.

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.**

ములుగు జిల్లా లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన రమాదేవి పక్షవాతం సమస్యతో మంగళవారం సాయంత్రం ఆరేపల్లి లోని రిలీఫ్ ఆస్పత్రిలో చేరిక బుధవారం ఉదయం పేషంట్ కు స్కానింగ్ చేయాలని సూచించిన వైద్యులు స్కానింగ్ నిమిత్తం రేడియాలజీ విభాగానికి తరలించిన ఆసు పత్రి సిబ్బంది.స్కానింగ్ సమయంలో ఒం టిపై బంగారు ఆభరణాలు ఉండకూడదని సూచించిన రేడియాలజీ సిబ్బంది.ఈ నేపథ్యంలో రమాదేవి మెడలో ఉన్న బం గారు పుస్తెలతాడు బంగారు చైను సిబ్బంది తొలగించినట్లు తెలిపిన పేషెంట్ రమా దేవిస్కానింగ్ అనంతరం తిరిగి వార్డుకు తరలించిన వైద్య సిబ్బంది కుటుంబ సభ్యులు రమాదేవిని చూసిన అనంతరం బంగారు ఆభరణాలపై ఆరా తీయగా తన మెడలో నుంచి ఆసుపత్రి సిబ్బంది తొల గించినట్లు కుటుంబ సభ్యులకు తెలిపిన రమాదేవి అనంతరం ఆసుపత్రి సిబ్బందిని బంగారు ఆభరణాల పై ప్రశ్నించిన రమా దేవి కుటుంబ సభ్యులు బంగారు ఆభ రణాలను మేము తొలగించలేదంటూ ఆసు పత్రి సిబ్బంది చేతులు దులుపు కున్నా రంటూ రోగి బంధువుల ఆందోళనఆస్పత్రి యాజమాన్యం తమపై దౌర్జన్యంగా వ్యవ హరిస్తున్నారంటూ రోగి బంధువుల ఆవే దన ఆస్పత్రి యాజమాన్యం సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు సిసి ఫుటేజ్ పరిశీలనలో రేడియాలజీ విభాగంలోకి వెళ్లే ముందు రోగి ఒంటిపై నగలను గుర్తించిన పోలీసులు ప్రస్తుతం కుటుంబ సభ్యులకే బంగారు ఆభరణాలను ఇచ్చామంటూ దబాయింపులకు పాల్పడుతున్నట్లు రోగి బంధువుల ఆందోళన.తమకు న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన రోగి బంధువులు.

# రైతులకు ఎల్లవేళలా ప్రభుత్వం అండగా ఉండాలి

తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ డిమాండ్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

**నవంబర్ 20:**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్ ను హనుమ కొండ జిల్లాలోని రైతు సంఘం నాయ కులతో కలిసి గురువారం ఎల్కతుర్తి లోని ఐకెపి సెంటర్ ను రైతు సంఘం నాయ కులు సందర్శించడం జరిగింది ఈ సంద ర్భంగా సంఘం నాయకులు రైతులతో కలిసి మాట్లాడారు రైతుల యొక్క కష్టా లను అడిగి తెలుసుకున్నారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి మార్కెట్లో వడ్ల కాంటాలు నత్తనడకన సాగుతున్న విషయం తెలుసు కున్న తెలంగాణ రైతు రక్షణ సమితి హన్మ కొండ జిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ మాట్లాడుతూ, గత రెండు రోజుల నుండి వడ్లను తీసు కువచ్చిన రైతులకు అధికారులు ఇప్పటి వరకు కూడా కాంట వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వారు తెలియజేశారు గత 15 రోజుల క్రితం ముంతా తుఫాన్ తో రైతులు ఆగమైపోయారని రైతులకు పూర్తిగా పంట నష్టం భారీగా జరిగిందని రైతు పక్షాన తెలిపారు రానున్న రోజులు రెండు మూడు రోజులలో మరో తుఫాన్ ప్రభావం మన తెలంగాణపై ఉంటుందని వాతా వరణ శాఖ అధికారులు తెలియజేస్తున్నారు గత తుఫాన్ వల్ల రైతులకు తీవ్రంగా నష్టం జరిగింది అది మరవక ముందే ముందు తుఫాన్ హెచ్చరిక ఉన్నందువలన రైతు సోదరులను ప్రభుత్వం వెంటనే జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేసి రైత ులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుం డా చూసుకోవాల్సిందిగా రైతుల పక్షాన రై తు రక్షణ సమితి నాయకులు భాస్కర్ కోరడం జరుగుతుంది రైతు కన్నీరు పెడితే ప్రభుత్వానికి మంచిది కాదని అభిప్రాయ పడ్డారు ప్రజా ప్రభుత్వం మని చెబుతున్న ప్రభుత్వం ప్రజల పక్షాన రైతుల పక్షాన



చేరి రైతులను రైతు పండించిన పంటకు సకాలంలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వడ్లకు రావలసిన సొమ్ము బోనస్ తో సహా రైతులకు అందజేయాలని కోరారు సీసీఐ ద్వారా వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు చేయాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుకినే సంతాజికి రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగకుండా ప్రభుత్వం చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ చౌల రామారావు లక్కర్స్ మధుకర్ జిల్లా సలహాదారుడు సుకినే సుధాకర్ మండల ప్రధాన కార్యదర్శి కోదాటి మాధవరావు కోలే విజయ్ కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ ను అభినందించిన పరకాల శాసనసభ్యులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి– 2 లో వరంగల్ జిల్లా కు మొదటి స్థానం దక్కిన నేపథ్యం లో డిల్లీ లో నిర్వహించిన కార్యక్రమం లో అవార్డు తో పాటు రూ. కోటి దక్కించుకొని అవార్డు స్వీకరించిన తరుణం లో గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను అభినందించి శు భాకాంక్షలు తెలియజేస్తూ జిల్లాలో జల సంరక్షణ చర్యలను విజయవంతం గా చేపట్టి రాష్ట్రానికి ప్రతిష్ట తెచ్చారని ప్రశంసించారు.



# ఆపదలో ఉన్న వారిని ఆదుకునే నాయకులు, కుత్బుల్లాపూర్ ప్రదాతకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

### అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

నీలగిరి ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జిహెచ్ఎంసి డివిజన్లు, నిజాంపేట్ కార్పొరేషన్, కొంపల్లి - దుండిగల్ మున్సిపాలిటీలకు చెందిన సుమారు 35 మంది లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రత్యేక చొరవతో మంజూరైన సుమారు 11.50 లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయా డివిజనులకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధ్యక్షులు, నాయకుల చేతుల మీదుగా చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ అందరి ఆశీస్సులు అందుకుంటున్న నేత బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెఎం. గౌరీష్, జగన్, మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, ప్యాక్స్ డైరెక్టర్



పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, నవాబ్ భాయ్, శశిధర్, గుబ్బాల లక్ష్మీనారాయణ, తారా సింగ్, మధుకర్ రెడ్డి, నాగరాజు, బండ మహేందర్, మెట్ల శ్రీను, బజార్ రెడ్డి, చందు సుంకరి, శివ నాయక్, విజయ్, లక్ష్మణ్, శ్రీనివాస్ రాజు, తిరుపతి యాదవ్, నరేష్, మల్లేష్, అప్పారెడ్డి, రాజేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్త్ సమ్మిట్ భారతదేశ గ్రామీణ ఆవిష్కరణ కార్యక్రమం

### పాల్గొన్న డిప్యూటీ సీఎం, మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

నగరం లోని హైటెక్స్ లో గురువారం రోజు న్యూఢిల్లీ అంతటా విస్తరించి ఉన్న ఎర్త్ సుమీట్ 2025-26, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్, ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐమాయి) సంయుక్తంగా నిర్వహించిన జాతీయ చొరవ. గ్రామీణ ఆవిష్కరణ, వాతావరణ స్థితిస్థాపకత మరియు సాంకేతికత ఆధారిత అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఉద్దేశించబడిన హైదరాబాద్ సమ్మిట్ "గ్లోబల్ చేంజ్ కోసం గ్రామీణ ఆవిష్కరణలను సాధికారపరచడం" అనే థీమ్‌లో ఉంది. గ్రామీణ విప్లవాన్ని నడిపించడానికి విధానం, మూలధనం, సాంకేతికత , సమాజాన్ని సమిష్టిగా ఏకీకృతం చేసే ఎనిమిది స్తంభాలపై ఎర్త్ సమ్మిట్ నిర్మించబడింది. ఈ స్తంభాలు గ్రామీణ ఆవిష్కరణలను పెంపొందించడం, ప్రాంతీయ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, పెట్టుబడులను వేగవంతం చేయడం, పరిశోధన మరియు నైపుణ్యాలను అభివృద్ధి చేయడం మరియు ద్వైపాక్షిక విధానం , పర్యావరణ వ్యవస్థ అభివృద్ధిని ప్రోత్సహించడంపై దృష్టి పెడతాయి. కలిసి, వారు గ్రామీణ పరివర్తనకు కేంద్రంగా స్థానిక సంస్కృతి , గుర్తింపును జరుపుకుంటూ సమగ్ర వృద్ధిని నిర్ధారిస్తారు.విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు మరియు అట్టడుగు స్థాయి మార్పు తయారీ దారులను ఒకచోట చేర్చి, సమ్మిట్ భారతదేశ భవిష్యత్తును తిరిగి ఊహించుకోవడానికి ఒక వేదికగా పనిచేస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ. ఈ శిఖరాగ్ర సమావేశం యొక్క మూడు కీలక సంచికలు ఈ క్రింది ప్రాంతాలలో జరుగుతాయి:హైదరాబాద్: నవంబర్ 20-21, 2025హైదరాబాద్ ఎడిషన్ ఒక్కటే 2,000ం మంది హాజరైన వారు, 80ం మంది స్పీకర్లు మరియు ప్యానలిస్టులు, 50ం మంది ప్రదర్శనకారులు, 25ం సెషన్‌లు, 15 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల నుండి పాల్గొనడం , 1 ఫ్లాగ్‌షిప్ హ్యాకథాన్‌ను నిర్వహిస్తుంది.మొత్తంమీద, ఎర్త్ సమ్మిట్ 2025-26 గ్రామీణ ఆవిష్కరణలకు భారతదేశంలోని అతిపెద్ద వేదికలలో ఒకటిగా ఉండనుంది, 10,000 మందికి పైగా ప్రతినిధులు, 500 మందికి పైగా స్పీకర్లు మరియు వివిధ రంగాల నుండి 250ం ప్రదర్శనకారులను ఒకచోట చేర్చనుంది. బహుళ-నగర సమావేశ సిరీస్‌లో రెండు హ్యాకథాన్‌లతో పాటు 30ం వర్క్‌షాప్‌లు, మాస్టర్‌క్లాస్‌లు కూడా ఉంటాయి.హైదరాబాద్ ఎర్త్ సమ్మిట్ అనుభవం హైదరాబాద్ ఎర్త్ సమ్మిట్ ఎర్త్ సమ్మిట్ అర్థవంతమైన సంభాషణ, సహకారం మరియు స్థాయిని ప్రేరేపించడానికి రూపొందించబడింది. హాజరైనవారు వీటిని ఆశించవచ్చు:1 సీనియర్ ప్రభుత్వ అధికారులు, నియంత్రణ సంస్థలు, ప్రపంచ నిపుణులు, పరిశ్రమ నాయకుల నేతృత్వంలో సంభాషణలు. హైదరాబాద్ ఎడి





షన్ టెక్నాలజీ, రూరల్‌టెక్ మరియు అగ్రిటెక్ డిజిటల్ మౌలిక సదుపాయాలు, రైతు నేతృత్వంలోని ఆవిష్కరణలు, మహిళా వ్యవస్థాపకత , భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఆర్థిక వ్యవస్థలపై విస్తృత చర్చను సృష్టించడంతో పాటు.ఈ సెషన్లలో ఈ క్రింది ట్రాక్‌లు ఉంటాయి: ఆర్థిక చేరిక గ్రామీణ క్రెడిట్, పునరుత్పాదక శక్తికి ప్రాప్యత, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ మౌలిక సదుపాయాలు కనెక్టివిటీ మరియు గ్రీన్ ఫైనాన్స్ క్లైమేట్ ఇన్నోవేషన్.1 గ్రామీణ పరివర్తనను పునర్నిర్వచించే ఆవిష్కరణలు మరియు భాగస్వామ్యాలను ప్రదర్శించే విస్తారమైన ఎక్స్‌పో జోన్ కూడా సమ్మిట్‌లో ఉంటుంది.ఇంపాక్ట్ సెషన్‌లు, ఫైర్‌సైడ్ చాట్‌లు, మాస్టర్‌క్లాస్‌లు అధిక-వృద్ధి రంగాలలోకి ప్రవేశిస్తాయి: వ్యవసాయ-సాంకేతిక అవకాశాలు మరియు గ్రామీణ క్రెడిట్, టెక్-ఆధారిత గ్రామీణ ఉత్పాదకత (ఎ 1, డ్రోన్‌లు, డేటా), గ్రామీణ భారతదేశంలో డిజిటల్ మరియు పారిశ్రామిక వృద్ధికి ఆవిష్కరణ కారిడార్ల వరకు ఉత్పత్తి ప్రదర్శనలు మరియు పెట్టుబడి-పిచ్ రౌండ్‌లు, క్లైమేట్-రెసిలియెంట్ వ్యవసాయంలో ఉద్భవిస్తున్న పరిష్కారాలను, వ్యవసాయం కోసం డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను, గ్రామీణ స్టార్టప్‌లు మరియు మార్కెట్ యాక్సెస్‌ను హైలైట్ చేయడంతో పాటు, స్కేలింగ్ ఆవిష్కరణ కోసం నిధుల పిచ్‌లు.ఆలోచనలను ప్రదర్శించడానికి, పెట్టుబడిదారులతో నెట్‌వర్క్ చేయడానికి మరియు గ్రామీణ-సాంకేతిక వెంచర్‌లను వేగవంతం చేయడానికి అంతరాయం కలిగించే ఆలోచనాపరుల కోసం హ్యాకథాన్ స్టార్టప్-కనెక్ట్ విభాగం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాజీ కెవి చైర్మెన్ నాబార్డ్, గోవర్ధన్ రావత్ నాబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, అజయ్ కుమార్ సూద్ నాబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ల సమక్షంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాబార్డ్ కి అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు నరేష్(నాని) ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మియాపూర్ 108 డివిజన్ లో ప్రసాద్ ఫౌండేషన్ సభ్యుడు ప్రగతి ఎన్క్లేవ్ వాస్తవ్య నరేష్ (నాని) ఆధ్వర్యంలో శ్రీ హేమ దుర్గా మాత ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు జరుపబడింది, ఈ కార్యక్రమానికి నరేష్ (నాని) ఆహ్వానం మేరకు ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మియా పూర్ 108 డివిజన్ నుండి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు రవి, రాంబాబు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, సుదులగుంట్ల ప్రసాద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, మధు సుధన్ రెడ్డి, శేఖర్ నాయుడు, తులసి, బాలు, పవన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, మధు, చిన్న , రాము, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ వందేమాతరంఏ150వ ఉత్సవం

నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆనాడు స్వతంత్ర ఉద్యమం కోసం జాతిని జాగృతం చేయడానికి ఉద్భవించిన వందేమాతరం గీతం ఎంతో మంది ఉత్తేజపరిచి యువతలో దేశభక్తి నింపి తెల్లవాడిని తరిమి కొట్టి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బౌరంపేట్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉత్సవం నిర్వహించడం జరిగిందిప్రతి వ్యక్తిలో దేశభక్తి నిండి ఉండాలని ఎక్కడున్నా దేశం కోసం భారత సంస్కృతిని కాపడం కోసం భారత ఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాపింప చేయడం కోసం పనిచేయాలని విద్యార్థులకు సూచించడం జరిగింది.వందేమాతరం గేయం ఆలపించి అనంతరం గేయ రచయిత బకించంద్ర చటర్జీని మరియు 564 సామ్రాజ్యలు భారత్ లో విలీనం చేసి అందులో తెలంగాణకు కూడా నిజాంనవాబుల నుండి విముక్తి కల్పించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రాంరెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి దమ్మగారి సీతారాంరెడ్డి, ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు సీనియర్ నాయకులు రాళ్లబండ నర్సింహా చారి తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి పలు ఆహ్వానాలను అందజేసిన పార్టీ నాయకులు,అయ్యప్ప స్వాములు

నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద రోజువారి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం నాయకులు, అయ్యప్ప స్వాములు మాజీ ఎమ్మెల్యే ని కలిసి ఆహ్వానాలను అందజేయడం జరిగింది..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# 42% బీసీ రిజర్వేషన్ ను చట్టబద్ధంగా వెంటనే అమలు చేయాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు... ...మల్లం. వెంకటేశం గౌడ్

ఎల్బీనగర్ నీలగిరి వార్త :

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 42% బీసీ రిజర్వేషన్ ను చట్ట బద్ధంగా వెంటనే అమలు చేయాలని జాతీయ భీసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం వెంకటేశం గౌడ్ డిమాండ్ చేశారు."42% బీసీ రిజర్వేషన్ సాధన కోసం ప్రతి బీసీ బిడ్డ ఉద్యమ కెరటమై ఉవ్వెత్తున ఉద్యమ సారదులు కావాలని. మేమెంతో మాకంత మీరెంతో మీకూ అంత మాత్రమే అనే నినాదం తో తెలంగాణలోని సబ్బండ బీసీ కులాలు బీసీ జాతులు ముందుకు సాగే తరుణం వచ్చేసిందన్నారు.2023 నవంబర్ 10న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ ను డిమాండ్ చేస్తున్నాం కాంగ్రెస్ వాళ్లు మేము మా పార్టీ తరపున 42 శాతం సీట్ ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు మోసం చేయడానికి సిద్ధమైనారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఖిలపక్ష పెద్దలతో ప్రధానమంత్రి మోడీ గారి దగ్గరికి తీసుకెళ్లాలి ఆ దిశగా ప్రయత్నం చేయడమే లేదు కాబట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామని ...కేంద్రంలో బిజెపి 9వ షెడ్యూల్లో చేర్చి విద్య, ఉద్యోగ ,రాజకీయ రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం42% బీసీ రిజర్వేషన్‌ను చట్టబద్ధంగా వెంటనే అమలు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి డిమాండ్ చేసింది. బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని వారు కోరారు. విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి, కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సమితి డిమాండ్ చేసింది.రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్రాన్ని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ రహితంగా జరిగే సర్పంచ్ ఎన్నికలకు మా పార్టీ తరపున 42% రిజర్వేషన్ కాల్పిస్తామని కళ్ళబోల్లి కథలు చెప్పి కామారెడ్డి డిక్లరేషన్ కి తూట్లు పోడుస్తున్నారు ఈ విషయం లో రాహుల్ గాంధీ నిమ్మకు నిరీత్తినట్టుగా కల్లు లేని కాబోది లా వ్యవహారిస్తున్నారని మల్లం వెంకటేశం గౌడ్ ఆరోపించారు.తక్షణమే అఖిల పక్షాన్ని పిలుచుకొని ప్రధానమంత్రి



అపోయింట్మెంట్ తీసుకొని ఢిల్లీ కి వెళ్లాలని సూచించారు.

# మున్సిపల్ కార్మికుల పై సూపర్వేజరులు పెత్తనం అరికట్టాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్.

నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేసే సిబ్బందిని, కార్మికులను కొంత మంది సూపర్వేజర్లు ఇబ్బందులకు గురించేస్తున్నారు అన్న విషయం తమ దృష్టికి వచ్చింది అని అందుకే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షబ్బీర్ అలీ, శానిటైజర్ ఇంచార్జ్ జయ్ రాజ్ కి పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతు గతంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మూడు గ్రామాలుగా ఉండేది అని అప్పుడు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కార్మికులు పని చేసే వారు అన్ని వారికీ ఆ గ్రామపంచాయితీ జీతాలు ఇచ్చేది అన్ని గుర్తు చేశారు. అప్పుడు కార్మికులకు ఇలాంటి కష్టం వచ్చిన కార్మిక సంఘం పేర్లు ఏదైనా బాచుపల్లి, ప్రగతినగర్లో చల్ల.సుధీర్ రెడ్డి, నిజాంపేట్ ఆశి. యాదయ్య, నాయకత్వం వహించేది.అన్ని అన్నారు. వారి నాయకత్వంలో కార్మికులు సిబ్బంది పని చేసే వారు అన్ని అన్నారు. ఇప్పుడు ఉమ్మడి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు అయినా తరువాత కొంత మంది స్వార్థం రాజకీయాల కోసం అనేక విధాలుగా కార్మికులకు, సూపర్వేజర్లు, వార్డు ఆఫీర్సలు ఇబ్బంది చేస్తున్నారు. అన్ని అన్నారు. నేటికీ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అందరిని కలుపుకొని అనేక పోరాటాలు నిర్వహిస్తున్నాము అన్ని అందుకే కార్మికలకు ఇబ్బంది. కల్పించే సూపర్వేజర్లను, ఇతరులను బదిలీ చేయాలనీ వారు డిమైండు చేశారు. ఈ కార్యక్రమం ఏఐటీయూసీ మున్సిపల్ అధ్యక్షులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



# హనుమకొండలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం

### జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై సరస్వతి విగ్రహానికి పూలమాల అర్పించారు. అనంతరం సభలో మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, టెక్నాలజీ ఎంత ముఖ్యమో పుస్తకాలూ అంతే ముఖ్యమని చెప్పారు. యువత, విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని, తల్లిదండ్రులు గురువుల పట్ల గౌరవం, అంకితభావం ఉండాలని సూచించారు. తాను ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. ప్రస్తుత చైర్మన్ అజీజ్ ఖాన్ గ్రంథపాఠకుల కోసం చేస్తున్న అభివృద్ధి చర్యలను అభినందించారు. నిరుద్యోగులు, విద్యార్థుల కోసం అవసరమైన వనరులు గ్రంథాలయంలో అందుబాటులోకి రావడానికి తన వంతు సహాయం కొనసాగిస్తానని తెలిపారు.గత వారం రోజులుగా జరిగిన పోటీల్లో విజయం సాధించిన పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యా ర్థులు గ్రంథపాఠకులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,కార్యదర్శి కే. శశిజా దేవి, కార్పొరేటర్లు తోట వెంకన్న, నెక్కొండ కవిత కిషన్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బి. విక్రమ్, కాంగ్రెస్ నాయకులు బిన్ని





లక్ష్మణ్, కందుల సృజన్ కాంత్, %ూ% సభ్యుడు పలగొండ సతీష్, లైబ్రేరియన్ మలుసూరు పురుషోత్తం రాజు, సిబ్బంది, పాఠకులు, వివిధ కళాశాలలు మరియు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా పెట్టిన రేకులు, కంటైనర్ తొలగింపు

- స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కాలని వాసులు..

**మియాపూర్ నీలగిరి వార్త:**



మియాపూర్ డివిజన్ లోని మక్త మహబూబ్ పేట్ గ్రామం నుండి దీప్తి శ్రీ నగర్ కు వెళ్ళేదారిని ప్రభుత్వ పాఠశాల వద్ద ఓ వ్యక్తి రోడ్డును కబ్జా చేసేసి దారిమూసివేశాడని,ఆ మూసి వేసిన రోడ్డును తెరవాలనీ కోరుతూ మియాపూర్ డివిజన్ లోని పలు కాలని వాసులు గత కొన్ని రోజులుగా అన్ని శాఖల అధికారులను కోరుతూ వచ్చారు. రెండు మూడు సార్లు అధికారులు వచ్చి చూసి వెళ్ళారే తప్ప చర్యలు తీసుకోలేరు. సోమ వారం రోజు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. జోనల్ కార్యాలయం ముందు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. అధికారులు సమస్యను పరిష్కరించకుంటే ఇంకా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎంత దూరమైన వెళ్తామని పేర్కొన్నారు. అన్ని విషయాలు పరిశీలించిన సర్కిల్ అధికారులు బుధవారం రోజు టౌన్ ప్లానింగ్ అధికారీ రోహన్ జేసీబీతో రోడ్డుకు అడ్డంగా పెట్టిన రేకులను తన సిబ్బంది తో కలిసి తొలగించారు.కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు.ఇన్నాళ్ళకు అధికారులు స్పందించి రోడ్డు కు అడ్డుగా పెట్టిన రేకులను, కంటైనర్ ను తొలిగించడం పట్ల పలు కాలని వాసులు జి హెచ్ ఎం సి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# 24న బిజెపి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల వద్ద చేపట్టే శాంతియుత ధర్నాను జయప్రదం చేయండి

**బి.సి కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్, బీసీ సంఘాల నాయకులు శివ ముదిరాజ్..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

ఈ నెల 24 తేదీన ఉద్యమ నాయకులు రాజా రామ్ యాదవ్ ఆధ్వర్యంలో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే శాంతియుత ధర్నాకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. బీసీ జనసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సెంట్రల్ యూనివర్సిటీ వద్ద శాంతియుత (గాంధీగిరి) ధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి.సి కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్, బీసీ సంఘాల నాయకులు శివ ముదిరాజ్, బిఆర్ ఎస్వీ అధ్యక్షుడు బోవేని యుగేందర్, హెచ్ సీయూ జనరల్ సెక్రెటరీ పుత్తడి సందీప్, ఓయూ బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్, బిజెపిలదే అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అలా కాదని పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రం అగ్నిగుండమే మార్చుతామని అన్నారు. బిసిలను వెంటేసుకుని పల్లకి మోసే బోయలుగా చూస్తున్నారు తప్పా వారికి రాజ్యాంగ బద్దంగా వారికి దక్కే హక్కులను హరిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్, బిసి పెడరేషన్ అధ్యక్షుడు ఆర్కే




సాయన్న, బిసి కుల సంఘాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని అన్ని యూనివర్సిటీల విద్యార్థి సంఘాల నాయకులు తమ వంతు మద్దతు తెలిపాలని కోరారు. పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలన్నారు.

# ఘనంగా వెనిగళ్ళ రవికుమార్ పుట్టినరోజు వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

మన చేతన ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ళ రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా సీనియర్ నాయకులు మువ్వా సత్య నారాయణ తో పాటు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్, లీల ప్రసాద్ , మోహన్ ముదిరాజ్ , గంగాధర్ ,మియాపూర్ డివిజన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుప్రజ లు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. చేతన ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ళ రవికుమార్ కి జన్మదిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, అలాగే వారి జన్మదిన సందర్భంగా చేతన ఫౌండేషన్ సభ్యులు, అలాగే ప్రసాద్స్ ఫౌండేషన్ మెంబర్స్ అందరము కూడా గురువారం రోజు అనాధలైనటువంటి మరి ఫుట్‌పాత్‌ల మీద ఉండి, ఈ చలి గాలులకి విపరీతంగా ఇబ్బందులు పడుతున్నటువంటి వారందరినీ గుర్తించి కూకట్ పల్లి , జెఎన్టీయూ, నిజాంపేట్, మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి మియాపూర్ వరకు ఉన్నటువంటి వాళ్ళందరినీ గుర్తించి మరి ఎక్కడైతే అవసరం అయిన వాళ్లు ఉన్నారో, వాళ్ళందరికీ కూడా వెనిగళ్ళ రవికుమార్ పుట్టిన రోజు సందర్భంగా బ్లాంకెట్స్ వాళ్ళ కి ఇవ్వడం జరిగినది. సుమారు 350 మ ందికి బ్లాంకెట్స్ ఇవ్వడం జరిగినది.ఎక్కడ అవసరం ఉందో అక్కడ ఖచ్చితంగా గుర్తించి, దాన్ని సేవా కార్యక్రమాలు ఆయన చాలా చేస్తా ఉన్నారు. మరి వెనిగళ్ళ రవికుమార్ కి ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు, సిరిసంపదలు కలగాలని చెప్పి, కలకాలం ఇలాంటి ఎంతో మందికి ఆయన అండగా నిలబడాలని చెప్పి, మరి ఆయన ఇక్కడ అమెరికాలో ఉన్నా మనం ఇక్కడ హైదరాబాద్‌లో ఒక మియాపూర్‌లో ఇలాంటి కార్యక్రమాలు చేసుకోవడానికి వారి సహాయ సహకారాలు ఎప్పుడూ గుర్తుంచుకుంటామని, మరి ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకొని



ఆయన సుఖశాంతులతో ఉండాలని చెప్పి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ , ప్రసాద్ టీం సభ్యులు పాల్గొన్నారు. మియాపూర్ 108 డివిజన్ నుండి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు భాష, రవి, మూర్తి, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, సుదులగుంట్ల ప్రసాద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, నరేష్ (నాని), మధు సుధన్ రెడ్డి, తులసి, బాలు, సింహాచలం, పవన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, మధు, కామిశెట్టి శ్రీనివాసరావు, రాము లు శ్రీ వెనగళ్ళ రవికుమార్ కు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఎమ్మెల్యే మేఘా రెడ్డికీ వినతిపత్రం అందజేత

**ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసిన శ్రీ కృష్ణ యాదవ సంఘం సభ్యులు**

**నీలగిరి వార్త నవంబర్ 20 వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో ఇలవేల్పు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ నిర్మాణానికి సంబంధించి గురువారం శ్రీ కృష్ణ యాదవ సంఘం సభ్యులు స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డిని తన స్వగృహంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన తెలియజేశారు.ఈనెల 30వ తేదీన అమ్మవారిని దర్శించుకుని ఆలయ నిర్మాణానికి సంబంధించిన విషయాలపై గుడి దగ్గర చర్చిద్దామని అని అన్నారు.అంతేకాకుండా ముందుగా ఒక కమ్యూనిటీ భవనాన్ని నిర్మాణం చేసుకునేందుకు ప్రభుత్వం తరపున పది లక్షల అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు భగవంతు యాదవ్,యువజన సంఘం అధ్యక్షుడు మహేష్ యాదవ్, సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్,బుర్రమోని రాములు,బాను ప్రకాష్ రెడ్డి,నేష వెంకట రమణ,శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు ఆంజనేయులు, బీసీ వెంకట్,మేకల ఎల్లయ్య,గుడిసె బుచ్చన,చింతల్ పెంటయ్య, తొండ ఎల్లయ్య,జుర్రు గోవింద్,తొండ వెంకటయ్య,నీలయ్య,పూజారి చంద్రయ్య,మేకల వెంకటస్వామి, గట్టుయాదవ్,బత్తుల రాజశేఖర్, తొండ రామేష్,తొండ పరమేష్, బలరాం,శ్రీకాంత్,శివ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం పోరాడింది,పోరాడేది సిపిఐ పార్టీనే

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ.**

**నీలగిరి ప్రతినిధి**

**( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బస్సు ప్రచార జాత నేడు వివిధ జిల్లాలను ముగించుకొని జగద్గిరిగుట్ట గిరి నగర్ షాపూర్ నగర్ కి రావడం జరిగింది. ఈ జాతకు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ ఏవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలివుల్ల ఖాద్రి ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు ఉప్పలయ్య రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డీజే నరేంద్ర ప్రసాద్ లు పాల్గొనగా సిపిఐ పార్టీ కుత్బుల్లాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి జగద్గిరిగుట్ట గిరి నగర్ షాపూర్ నగర్లలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి సంద ర్భంలో దేశవ్యాప్తంగా శుద్ధ జయంతి ఉత్సవాలను నిర్వహించుకుని ఖమ్మంలో లక్షలాదిమంది ప్రజలతో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆ బహిరంగ సభను జయప్రదం చేయడానికి కోసం రాష్ట్రవ్యాప్తంగా జాతాలను నిర్వహిస్తూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పోరాటాలను ప్రజలకు తెలియజేస్తూ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించినటువంటి సాయుధ పోరాటం దానివల్ల 3000 గ్రామాలను విముక్తి చేయడం 10 లక్షల ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉన్నదని అన్నారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లాలో భూ పోరాటాలు నిర్వహించి వంద లాది ఎకరాలను లక్షలాదిమంది ప్రజలకు 60 గజాల భూములను ఇచ్చి ఇండ్లు స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలను ఇప్పించినటువంటి చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకే దక్కిందని, అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తూ ప్రజా సమస్యలను తీర్చడంలో పెద్దన్న పాత్ర వహించుతూ నేటికీ 100 సంవత్సరాలుగా ప్రజల గుండెల్లో జీవిస్తూ ప్రజల సమస్యలను తీర్చేది కేవలం కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అందుకే ఈ దేశంలో కమ్యూనిజం ఏ ప్రత్యామ్నాయమని అన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండి యూసుఫ్ గారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గుబురు గుట్ట గిరి నగర్ మగ్దమ్ నగర్ భగత్ సింగ్ మార్క్ రావి



నారాయణరెడ్డి నగర్ లెనిన్ నగర్ శ్రీనివాస్ నగర్ లాంటి అనేక కాలనీలను ఏర్పాటు చేసిన ఘనత స్థానిక సిపిఐ నాయకత్వానికి ఉందని అదేవిధంగా దుండిగల్ మండలంలో 600 ఎకరాలను రైతులకు పంచి కుత్బుల్లాపూర్ లో పేద ప్రజల కోసం పోరాటం చేసినటువంటి అసెంబ్లీ సీసాలు అయినటువంటి పార్టీ సిపిఐ పార్టీ అని అదేవిధంగా నేడు ప్రజలు కావలసిన టువంటి ప్రభుత్వం మెడికల్ కాలేజ్ హాస్పిటల్, జగద్గిరిగుట్టలో ఆర్టీసీ బస్ డిపో, బస్తి దావకాన, భవనిర్మాణ కార్మికులకు 250 గజాల స్థలం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారని కావున ప్రజలు దీన్ని గుర్తించి రాబోవు రోజుల్లో సిపిఐ నీ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమాలకు సిపిఐ మండల కార్యదర్శి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరి నాథ్ రావ్ ,శ్రీనివాస్, సీనియర్ నాయకులు యేసు రత్నం, వెంకటేష్, ప్రజానాట్య మండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి,సదానంద్, సహదేవ రెడ్డి, వెంకటేష్, దుర్గయ్య, సీనియర్ జర్నలిస్టు డప్పు రామస్వామి,నరసయ్య ,వీరస్వామి, సామెల్, కీర్తి ,శ్రీనివాస్ ,చారి ,వెంకటాచారి, బాలరాజు , ఇమామ్,జార్జ్, బక్కరి మల్లేష్ కే శ్రీనివాస్ మహేందర్ కనకయ్య చంద్రకాంత్ అల్లాతో పాటు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ జాతాకు సిపిఎం మండల కార్యదర్శి కే లక్ష్మణ్ గారి నేతృత్వంలో సిపిఎం మరియు సిఐటి నాయకులు స్వాగతం పలికి శాలువలతో సత్కరించడం జరిగింది.

# నాయి బ్రాహ్మణుల పోరాటానికి అండగా ఉంటా

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి “విచ్చల విడిగా కార్పొరేట్ సెలూన్ల ఏర్పాటుతో ఉనికిని కోల్పోతున్న నాయి బ్రాహ్మణ కులవృత్తి” ని కాపాడాలంటూ అన్య కులస్తులు సెలూన్ల ఏర్పాటుతో సెలూన్ల నిర్వహణ కష్టంగా మారిన పరిస్థితితో పాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే కి వివరించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్మాట్లాడుతూ....కులవృత్తుల పరిరక్షణలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, నాయి బ్రాహ్మణ సోదరులు సమస్యల పరిష్కారంలో ఐకమత్యంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు గడల వెంకటేశ్వర్లు నాయీ చీఫ్ సెక్రటరీ వి.ఎస్.ఆర్.వెంకట్ నాయీ చైర్మన్ గడ్డం రవీందర్ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయీ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పెబ్బేర్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామిని దర్శించిన పల్లవి ప్రశాంత్

**బిగ్ బాస్ విన్నర్ ని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు**

**నీలగిరి వార్త నవంబర్ 20 వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లాలోని పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఉన్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మణికంఠ స్వామి వారిని,శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.రైతు బిడ్డగా... తన పొలాలను,పల్లెటూరు వాతావరణాన్ని వీడియో రూపంలో చిత్రీకరిస్తూ, ప్రజలకు చూపుతూ, జైజ వాన్.. ..జైకిసాన్.... అంటు తనదైన స్టైల్ లో రైతులపై ఎన్నో వీడియోలు తీసి రైతు బిడ్డగా పేరు తెచ్చుకొని,రెండు రాష్ట్రాల ప్రజలకు రైతు కష్టాలను చూపించే వీడియోలు ఎన్నో చేస్తూ,”రైతే రాజు” అనే నినాదంతో....ముందుకు సాగి అతి తక్కువ సమయంలోనే యూట్యూబ్ నుంచి,తెలంగాణ ప్రజల నుంచి అభినందనలు ప్రశంసలు పొందుతూ,గత ఏడాది”బిగ్ బాస్” షో లోకి వెళ్ళి సినీ నటుడు అక్కినేని నాగార్జున మనసు దోచుకొని... ఎంతో మంది సెలబ్రిటలను కూడా తన న్యాచురల్ నేచర్ పద్ధతిలో తెలంగాణ యాస భాషతో అందరి మనసులు దోచుకొని”బిగ్ బాస్”విన్నర్ గా ఎన్నికయి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ...ఈ సంవత్సరం అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టారు.”కన్నె స్వామిగా”మాల ధారణ వేసిన పల్లవి ప్రశాంత్ ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆలయం ఎంతో ప్రశాంతమైన వాతావరణం లో ఉందని,అయ్యప్ప స్వామి దీక్ష చేసుకోవడానికి ఎంతో ప్రకృతితో కూడిన ప్రశాంత వాతావరణం లో ఉండడం ఇక్కడి స్వాములు ఎంతో అదృష్టం చేసుకున్నారని తెలిపారు. దీక్షా నియమాలు పాటించి స్వాములందరూ నిష్టగా ఉండాలంటూ,హిందూ ధర్మం కోసం అందరం కలిసికట్టుగా ఉండాలని వారు తెలియ



జేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన కార్యదర్శి, అఖిలభారత అయ్యప్ప దీక్ష రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డే ఈశ్వర్ గురు స్వామి,ఎ బి ఎ డి పి ఎస్ వనపర్తి జిల్లా వర్కింగ్ కమిటీ కన్వీనర్ జి.బాలవర్ధన్ (గురు స్వామి) అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మండల అధ్యక్షులు ఎ.ప్రదీప్ కుమార్ గౌడ్ (గురుస్వామి) మర్యాదపూర్వకంగా ఘనం సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎ బి ఎ డి పి ఎస్ కమిటీ సభ్యులు చిన్న రాములు గురు స్వామి,ఆర్ ఎన్ ఆర్ గురుస్వామి,కిట్టు గురుస్వామి, బత్తుల.అనిల్ కుమార్ గురు స్వామి,మణి ముఖేష్ గురుస్వామి భరత్ స్వాములు,మణికంఠలు తదితరులు పాల్గొన్నారు.

# కొండ భీమనపల్లిలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఇండ్లు లేని నిరుపేదలకు కలలు సహకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా మండాల లక్ష్మణ్, రాధిక దంపతులు నిర్మించిన కొత్త ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గృహ పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, అనంతరం ఇంటిని పరిశీలించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఇండ్లు లేని కుటుంబాలకు సురక్షితమైన, గౌరవప్రదమైన ఇందిరమ్మ ఇండ్లను అందించడం పట్ల కట్టుబడి ఉందని. కొండ భీమన పల్లిలో కూడా పలువురు లబ్ధిదారులు ఇళ్లను పూర్తి చేసి గృహప్రవేశాలు జరుపుకుంటుండటం చాలా సంతోషకరమని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని సకాలంలో ఇల్లు నిర్మించి గృహప్రవేశం చేయాలని ఆయన కోరారు.మండలంలో జరుగుతున్న ఇతర ఇందిరమ్మ ఇండ్ల పనులు కూడా వేగవంతం చేసి త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని మరోసారి ఆయన పునరుద్ఘాటించారు.కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఆర్డీవో రమణా రెడ్డి, ఎంపీడీవో డానియల్, ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి రాజారామ్ , మారయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మునికుంట్ల విద్యావతి వెంకటరెడ్డి,ఎర్ర నగేష్ ,ఎర్ర కృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుక్మారెడ్డి, తో పాటు నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# కొండ భీమనపల్లిలోవడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) ఆవరణలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని నేడు శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. అనంతరం వడ్ల నాణ్యతను పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట దిగుబడికి సంబంధించిన పలు అంశాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ముఖ్యమైన గ్యారంటీ "రైతు భరోసా"ను పూర్తిస్థాయిలో అమలు చేస్తూ, ఈ రబీ సీజన్?లో నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని పీఏసీఎస్ కేంద్రాల పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. ప్రతి కేంద్రంలో ఆధునిక తేమ కొలిచే యంత్రాలు, ఎలక్ట్రానిక్ బరువు యంత్రాలు, డ్రైయర్ సౌకర్యం, రైతులకు విశ్రాంతి తీసుకోవడానికి ఏర్పాటు గదులు, తాగునీరు, వంటి మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గంలో గత ప్రభుత్వ పాలనలో ఒక్క కేంద్రం కూడా లేని పరిస్థితి నుంచి ఈ ఏడాది ప్రతి మండలంలోనూ అనేక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి క్వింటాల్ వడ్లకు కేంద్రం నిర్ణయించిన మద్దతు ధర ఎం ఎస్ పి తో పాటు ?500 రూపాయల బోనస్ కలిపి మొత్తం ?2,830 నుంచి ?3,150 వరకు (రకాన్ని బట్టి) చెల్లిస్తున్నామని తెలిపారు.సాధారణ రకాలు, ఫైన్ రకాలు, సూపర్ ఫైన్ రకాలతో పాటు గ్రేడ్-ఏరకాలను కూడా పూర్తిగా కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.
రైతులు ముందస్తు ఆన్?లైన్ రిజిస్ట్రేషన్ చేసుకుంటే స్లాట్ ఆధారంగా వాహనాలు ఆగకుండా, వడ్లు తడవకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు.రైతు వేదికలు, రైతు సమన్వయ కమిటీల ద్వారా రోజువారీ పర్యవేక్షణ కొనసాగడంతో పాటు ఎక్కడైనా ఫిర్యాదు వస్తే వెంటనే చర్య తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని పీఏసీఎస్, ఐకేపీ కేంద్రాల డబ్బులు ఇప్పటివరకు 100% సక్రమంగా, సమయానికి రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.రైతు కష్టం మీద రాజకీయం చేసిన గత ప్రభుత్వం కనీసం ఎంఎస్పి కూడా ఇవ్వలేదని. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గింజకు పి ఎం ఎస్ పి తోపాటు 500 బోనస్ ఇస్తూ, 48 గంటల్లో డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. రైతులు ఎటువంటి ఆందోళన లేకుండా తమ పంటను సమీప కేంద్రానికి తీసుకొచ్చి అమ్ముకోవాలని, ఏ చిన్న సమస్య వచ్చినా స్థానిక అధికారులను డైరెక్ట్?గా సంప్రదించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి తో పాటు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ,ఎంపీడీవో, డానియల్ ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారులు, పీఏసీఎస్ చైర్మన్ పల్ల ప్రవీణ్ రెడ్డి, ఏవో రవికుమార్, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుకు లోకసాని శ్రీధర్ రెడ్డి, రుక్మారెడ్డి, , మాజీ సర్పంచులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జీవితానికి వెలుతురునిస్తూ భవిష్యత్ కు దారి చూపెట్టేవి గ్రంధాలయాలు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

గ్రంధాలయాలు జీవితానికి వెలుతురు ఇస్తూ భవిష్యత్తు కు దారిని చూపిస్తాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని జిల్లా గ్రంధాలయ కేంద్రంలో నిర్వహించిన గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, గ్రంధాలయ చైర్మన్ వంగవేటి రామారావు, కార్యదర్శి బాలమ్మ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే వారికి గ్రంధాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకొని రాబోయే కాలంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి భవిష్యత్ లో స్థిర పడాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గ్రంధాలయంలో వార్త పత్రికలు, కథల పుస్తకాలు, నావెల్స్ చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని అలాగే ప్రతి రోజు ఐదు పేజీలు చదివి అలవాటు గా మార్చుకోవాలని కోరారు.ఆదునాతన సౌకర్యాలతో నూతన భవనం త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. అనంతరం గ్రంధాలయం వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వ్యాస రచన, ఉపన్యాసం పోటీ, చిత్ర లేఖనం పోటీలలో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లక్ష రూపాయల చెక్కును విరాళంగా గ్రంధాలయముకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయం లైబ్రేరియన్ శ్యామ్ సుందర్ రెడ్డి, రంగారావు, విజయభాస్కర్, సృజన, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, గడ్డం వెంకన్న, రుద్రంగి రవి, నరేష్ పిళ్లై, తదితరులు హాజరైనారు.





## నేడు జరిగేతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

# జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

### వ్యవసాయకార్మికసంఘం మండలఅధ్యక్షులు సోమపంగు జానయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**నవంబర్ 20**

మునగాల: నవంబర్ 21న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సోమపంగు జానయ్య, ఆరే రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మునగాల మండల కేంద్రంలో నవంబర్ 21న సూర్యాపేటలో జరిగే జిల్లా విస్తృత సాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు ఇస్తామన్న ఏడాదికి 12 వేల రూపాయలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సమగ్ర కేంద్ర శాసన చట్టం చేయాలన్నారు. రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేయడం లేదని ప్రభుత్వం తక్షణమే పింఛన్లు మంజూరు చేయాలన్నారు. ఉపాధిహామీ పనిచేస్తున్న కార్మికులకు ఏడాదికి 200 రోజులు పని కల్పించి రోజు కూలి 600 ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 21న జరిగే జిల్లా విస్తృత స్థాయిసమావేశంలో చర్చించి భవిష్యత్, కర్తవ్యాలను రూపొందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బచ్చలకూర రామ్ దాస్, కిన్నెర వెంకన్న, మల్లమ్మ, లింగమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసిన

### వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య.కీలక వంతెనలకు రూ. 9 కోట్ల 32 లక్షలకు శంకుస్థాపన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తొర్రూరు మండలంలో చెర్లపాలెం, కంఠా యపాలెం గ్రామాల్లో గ్రామీణ రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభు త్వం చేపట్టిన భారీ ప్రణాళికలో భాగంగా పథకం కింద ఆమోదమైన వంతెన నిర్మాణా పనులకు స్థానిక శాసన సభ్య రాలు యశస్విని రెడ్డి తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లా డుతూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవం త్రెడ్డి ఆధ్వర్యం లోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. మా అమ్మమ్మ ఊరు కంఠాయ పాలెం రావడం మీ అందరిని కలుసు కోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎంపీ గా ఇక్కడ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం నా అదృష్టంగా భావిస్తునాని అన్నారు. గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు ఆగిపోయాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా కేంద్ర నిధులను సద్వి నియోగం చేసుకుని అభివృద్ధికి కృషి చేస్తు న్నామని స్పష్టం చేశారు. వరంగల్ నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 కోట్ల రూపాయలను మంజూరు చేశార న్నారు. పాలకుర్తి నియోజకవర్గం ఇప్పుడు ఒక తల్లి ఒడిలో ఉన్నట్టు సురక్షితంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఒక్కో కార్యకర్త ఒక్కో సైనికులు గా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి , ప్రజాప్రతినిధులు, అధి కారులు, నియోజ కవర్గ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయ కులు, పార్టీ శ్రేణులు, తదితరులు, పాల్గొన్నారు.



# కొండమల్లేపల్లి లో సాయి సిద్ధార్థ స్కూల్ నందు బ్రాహ్మణులకు సమారాధన కార్యక్రమం

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

స్థానిక కొండమల్లేపల్లి పట్టణంలో గల సాయి సిద్ధార్థ స్కూల్ ఆధ్వర్యంలో కార్తీక మాసం అమావాస్య రోజున బ్రాహ్మణ సమారాధన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం సభ్యులు పరమేశ్వరునికి అభిషేకం, అర్చన చేయడం జరిగింది. అందులో భాగంగా దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కుర్మేటి రవి ప్రసాద్ మాట్లాడుతూ వన సమారాధన కార్యక్రమం సాయి సిద్ధార్థ పాఠశాల వారు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పరమేశ్వరుని కృప అందరికీ ఉండాలని కోరారు. స్థానిక పురోహితులు పాల గణపతి శర్మ , పాల సదాశివశర్మ, దేరం జయప్రకాష్ వారి ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పాఠశాలలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయడం అభినందనీయమని తెలిపారు. పరమశివునికి వృద్ధాభిషేకం చేయడంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సభ్యులు పాఠశాల యాజమాన్యం సభ్యులు సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, ఆమనగంటి రాజశేఖర్ రావు, ఊట్కూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజు, ప్రసాద్, రమేష్, రాణి తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత చేప పిల్లల పంపిణీ

### చేప పిల్లల్ని వదిలిన ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**

మత్స్యకార వ్యవస్థను బలోపేతం చేస్తూ మత్స్య కార్మికులకు ఉపాధి కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం విరివిరిగా చెరువులలో చేప పిల్లలను పంపిణీ చేస్తూ వారి ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు గురువారం దేవరకొండ మండలంలోని పర్వతరావు చెరువు కొండ భీమనపల్లి చెరువు పేట చెరువు పాత చెరువు దేవరకొండ పట్టణంలోని కుంటలు అయినటువంటి నాయినోని కుంట బెల్లంకొండ రేగళ్లకుంట చెరువుకొమ్ముకుంట అన్నం కుంట సొసైటీ ఆధ్వర్యంలో చాప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాల వృత్తులను బలోపేతం చేస్తూ నాణ్యమైన ఉచిత చాప పిల్లల ద్వారా వారి వారి జీవన విధానంలో ఆర్థిక బలోపేతం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ఎఫ్డిఓ రాజారాం, ఎంపీడీవో డానియల్ తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి కట్ట కొమ్ముతాండ మాజీ సర్పంచ్ నేనావత్ శివయ్య నాయక్ కొండ భీమన పెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు తోపాటుభీమనపల్లి చెరువు చైర్మన్ కొప్పు శంకరయ్య ఎఫ్డిఓ రాజారాం మారయ్య ఎంపీడీవో డానియల్.



# బొత్తల పాలెం మోడల్ స్కూల్లో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం

### హాజరైన సిడిపివో చంద్రకళ, ప్రిన్సిపాల్ నరహరి

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ నవంబర్ 20**

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో దామచర్ల మండలం బొ త్తలపాలెం మోడల్ స్కూల్ నందు సీడీపీఓ ఆదేశానుసారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీడీపీఓ చంద్రకళ మేడం మాట్లాడుతూ కిషోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతభ్రత గురించి బాల బాలికల హక్కుల గురించి బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల గురించి తెలియజేయడం జరిగింది పోక్సో చట్టం గురించి నాషా ముక్త భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో సీడీపీఓ చంద్రకళ సూపర్వైజర్స్ సంధ్యారాణి మాధవి పోషన్ అభియాన్ బిసి రమణి టీజీమ్స్ బొత్తలపాలెం ప్రిన్సిపల్ నరహరి, స్టాఫ్ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.




# కురుమ యూవచైతన్య సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బండ శ్రీకాంత్ కురుమ

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 20:**

కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా గట్టుపల్ మండలం తెరటుపల్లి గ్రామానికి చెందిన బండ శ్రీకాంత్ కురుమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వివిధ జిల్లాలకు చెందిన కురుమ సంఘం నాయకులతో ఏర్పాటుచసిన సమావేశంలో ఆ సంఘం అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ, ఆ సంఘం నాయకులతో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు.. కురుమల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు, కురుమల సమస్యల పరిష్కారం రాజకీయంగా ఎదుగుదల కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులందరి అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సమావేశంలో సంఘం నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు సూర్యాపేట జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

బచ్చలకూర స్వరాజ్యం సిఐటియు జిల్లాకమిటీ సభ్యులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 20

మునగాల:కార్మికఉద్యమాలసారధి సిఐటియు 4వ మహాసభలు ఈనెల 24,25 సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం కార్మికులకు పిలుపునిచ్చారు.సిఐటియు జిల్లా నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా మహాసభల కరపత్రాన్ని వివిధ రంగాల కార్మికులతో కలిసి విడుదల చేస్తూ ఈ సందర్భంగా సిఐటి జిల్లాకేంద్ర సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ, ఐక్యత,పోరాటం నినాదంతో 1970లో ఏర్పడిన నాటినుండి దేశంలో కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను ఐక్యపరుస్తూ సమాజంలో శ్రమ దోపిడీని అంతం చేయుటకు పోరాడుతుందన్నారు.ఈకార్యక్రమంలో సిఐటియు మండలకమిటీసభ్యులు ఎల్ నాగార్జున, రేణుక, ఎం రాజేష్ , గురవయ్య ఎన్ రామారావు, కె నాగేశ్వరరావు, గోపయ్య, అంజయ్య, శ్రీను,రాంబాబు,స్వప్న, ధనమ్మ, మణి, సరోజన,వివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలి

విద్యార్థులు పెద్దల పట్ల గౌరవం క్రమశిక్షణతో ఉండాలి

సుధాబ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్

అలరించిన ప్రముఖ మెజీషియన్ రామకృష్ణ మ్యాజిక్ షో

నీలగిరి వార్త, సూర్యాపేట:-

బాలల దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రివేణి గార్డెన్స్ నందు ప్రపంచ రికార్డు గ్రహీత, ప్రముఖ మెజీషియన్ రామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ వెంకటలక్ష్మి హీరో షోరూం ఎండీ రాచర్ల కమలాకర్ సహకారంతో ఏర్పాటు చేసిన మ్యాజిక్ షో కార్యక్రమాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ పీవీసీ ఎండీ,సుధా బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ టీవీలకు, సెల్ ఫోన్ లకు విద్యార్థులు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.విద్యార్థులు పెద్దల పట్ల గౌరవం, క్రమశిక్షణతో ఉండాలని అన్నారు.చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ప్రపంచ రికార్డు గ్రహీత ప్రముఖ మెజీషియన్ రామకృష్ణ మ్యాజిక్ షో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో సుధా బ్యాంకు వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, రాచర్ల ఫౌండేషన్ చైర్మన్ రాచర్ల కమలాకర్, ఇండేన్ గ్యాస్ అధినేత తోట శ్యాం ప్రసాద్, సీనియర్ అడ్వకేట్ కర్పూరపు రాజేందర్, యాదా కిరణ్, సృజన శ్రీనివాస్, లక్ష్మి ప్రసాద్, రమణ, డాక్టర్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా కేంద్ర గ్రంథాలయం అభివృద్ధి కోసం లక్ష రూపాయల విరాళం

అందజేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం అభివృద్ధి కోసం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కీ.శే. కొప్పుల మధుసూదన్ రెడ్డి - అనుసూయమ్మ పేర్ల మీద వారి కుమారుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఒక లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమక్షంలో చైర్మన్ వంగవీటి రామారావు, కార్యదర్శి బాలమ్మ కు అందజేశారు.ఈ సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు వారికీ తోచిన సహాయం అందించాలని కోరారు.




# డాక్టర్ అందెశ్రీ దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన"

"బహుజన్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న"

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 20




మునగాల: సాహిత్య ప్రపంచానికి విషాదాన్ని మిగిల్చిన అందెశ్రీ, గారి మరణం జయ జయహే తెలంగాణ గేయాన్ని తెలంగాణరాష్ట్ర గేయాన్ని రచించిన సహజ కవి డాక్టర్ అందెశ్రీ గారు ఇటీవల కాలంలో మరణించారు,వారి దశదినకర్మకు బహుజన్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు, ఈసందర్భంగావారు మాట్లాడుతూ, అందెశ్రీ గారి మరణం వృధా కాదని, వారు నిత్యం ప్రజలలో ఉంటారని అలాంటి మహానుభావులకు మరణం ఉండదని, తెలంగాణ రాష్ట్రం కోసం శక్తి వంచన లేకుండా కలానికి పదును పెట్టి జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం అంటూ, తెలంగాణ సాధించే వరకు వారు అనునిత్యం ప్రజల మధ్యలో ఉండి తెలంగాణ కోసం పనిచేసిన వ్యక్తి కీర్తిశేషులు డాక్టర్ అందెశ్రీ అని, వారి విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండ్ వద్ద పెట్టాలని, వారి సేవలను కొనియాడారు.

# కార్తీక మాసం బ్రాహ్మీ ముహూర్తంలో శ్రీ సంతాన సోమలింగేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు

ఎలాంటి రుసుము లేకుండా భక్తులకు అభిషేకాలు చేసుకునే అవకాశం కల్పించిన ఆలయ కమిటీ నిర్వాహకులు బాచిమంచి వెంకటేశ్వర్లు దంపతులు.

నీలగిరి వార్త హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని స్వయంవ్యక్త శ్రీ కనకదుర్గ అమ్మవారి కోవెలలో నెలకొన్న శ్రీ సంతాన సోమలింగేశ్వర స్వామి వారికి పరమ పవిత్రమైన కార్తీకమాసంలో ప్రతి రోజూ బ్రాహ్మీముహూర్తంలో వేదపండితులు పోతావర్ఝుల ఫల్గుణశర్మ శర్మ ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,పంచసూక్తలతో, పంచామృతాలతో,విశేష సుగంధ ద్రవ్యా లతో అత్యంత వైభవంగా,వీనుల విందుగా అభిషేకాలు నిర్వహించారు. గడిచిన కార్తీక మాసం నెల రోజులు విశేష సంఖ్యలో భక్తులు స్వచ్ఛందంగా పాల్గొని శ్రీ సంతాన సోమలింగేశ్వర స్వామి వారికి త్రికరణ శుద్ధిగా అభిషేకాలు నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ స్వయంవ్యక్త శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ నిర్వాహకులు బాచిమంచి వెంకటేశ్వర్లు,ధర్మపత్ని అనంతలక్ష్మి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు. నిత్యం బ్రాహ్మీ ముహూర్తంలో చలిని లెక్క చేయకుండా భక్తులు భక్తితో స్వామివారి సేవలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ శ్రీ స్వయంవ్యక్త కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో కొలువైన శ్రీ సంతాన సోమలింగేశ్వర స్వామి వారికి కార్తీక మాసం నిత్యం అభిషేకాలను భక్తులు నిర్వహించుకునే విధంగా సకల సౌకర్యాలు కల్పించిన ఆలయ నిర్వాహకులు బాచిమంచి వెంక టేశ్వర్లు, ధర్మపత్ని అనంతలక్ష్మి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నెల రోజులు శాస్త్రోక్తంగా శ్రీ సంతాన సోమలింగేశ్వర స్వామి వారి సేవలో తమకి ప్రత్యేక స్థానం కల్పించి అభిషేకాలు నిర్వహించుకున్న సందర్భంగా ఆలయ నిర్వాహకులు బాచి మంచి వెంకటేశ్వర్లు ధర్మపత్ని అనంతలక్ష్మి ని గురువారం శ్రీ కనకదుర్గ ఆలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. బాచిమంచి వేంకటేశ్వర్లు దపతులు మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన కార్తీక మాసంలో చరాచర సృష్టికే తండ్రి ఆయిన ఈశ్వరుని సేవించటం,అభిషేకించటం మాకే కాక భక్తులకు కూడా సంతృప్తిని కలిగించిందని,'అభిషేక ప్రియో శివః'అన్న వేద శాస్త్ర వచనానికి ప్రతిరోజు పంచామృతాలతో అభిషేకాలు చేసుకుంటూ, అష్టోత్తర శతనామావళి తో అర్చిస్తూ,ధూప దీప నైవేద్యాలతో,నిత్య నైవేద్యాలతో స్వామి వారిని సేవించటం ఆనందదాయకమని, రాబోయే కార్తీకమాసంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని సేవించుకుంటారని ఆశిస్తున్నామని అన్నారు .సర్వేశ్వరుడు అందరిలోనూ,అంతటా నిండి ఉన్నాడని, దేవాదాయ ధర్మాదాయ శాఖలో విలీనమైన శివాలయాలలో రుసుము చెల్లించి అభిషేకాలు నిర్వహించు కుంటున్నారని, ఈ దేవాలయంలో ఎటువంటి రుసుము లేకుండా భక్తులకు ఉచితంగా అభిషేకాలు చేసుకునే విధంగా అవకాశం కల్పించామని,భవిష్యత్తులో కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ స్వయంవ్యక్త కనకదుర్గ కోవెల అర్చకులు నరగిరినాధుని నరసింహాచార్యులు,విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని75వ జన్మదిన వేడుకలు

జనాకర్షణ నాయకునికి వెల్లువిరిసిన జన్మ దిన శుభాకాంక్షలు

సాదా...సీదా నడవడిక వెనుకకు అడిగేయాని నైజం మాట ఇస్తే ఎంతటి త్యాగానికి ఐనా సిద్ధం

మయ్యే జనం మెచ్చిన నాయకుడు ఎర్నేని

సినిమా హాల్ బాబు గా జనం లో అభిమానం

పేదల పెన్నిధి గా ప్రజా సేవా కే జీవితం అంకితం చేసిన నాయకునికి అభినందనలు

దేవాలయం లో పూజలు ఎర్నేని యువ సేన సేవా కార్యక్రమాలు

కేక్ కట్ చేసి అభినందనలు అందుకున్న ఎర్నేని

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 20

మునగాల:కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట్ రత్నం బాబు జన్మ దిన వేడుకలు గురు వారా కోదాడ పట్టణం లోని ఆయన నివాసం లో ఎర్నేని యువ సేన, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యువ సేన ఆధ్వర్యం లో దేవాలయం లో పూజలు నిర్వహించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కటింగ్ వేడుకల్లో భారీగా పాల్గొని పూల మాలలు బొకే లతో ఎర్నేని కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 5దశాబ్దాలు గా రాజకీయాల్లో ఉంటూ కోదాడ పట్టణ అభివృద్ధి కి బాబు చేసిన కృషి నీ కొనియాడారు. సర్పంచ్ గా, మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు పార్టీ లో పలు పదవులు చేపట్టి తన దైన శైలి లో పదవులు నిర్వహించి పదవులకు వన్నె తెచ్చారని కొనియాడారు. సినిమా హాల్ బాబు గా జనం లో ఆయన కు ఎంతో అభిమానం ఉందని కోదాడ పట్టానికేకే కాక నియోజక వర్గంలో వ్యాప్తంగా పేరుపొందిన నాయకుడు బాబు అన్నారు. సాదా సీదాగా ఉంటూ , పట్టువదలనీ నైజం, మాట ఇస్తే తప్పకుండా , సహాయం చేసి ప్రజల అభిమానం పొందారని కొనియాడారు. ఎప్పుడు జనంతో మమేకమై జనం మనిషి గా ఉన్న బాబు నిండు నూరేళ్ళు ఆయుర్ ఆరోగ్య లతో ఉండాలని ఆకాక్షించారు. పేదల పెన్నిధి గా, రైతు గా ఎర్నేని వ్యక్తిత్వం ను కొనియాడారు.రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు.




# ఆకలి మరియు యుద్ధాలతో ఛిద్రమౌతున్న ప్రపంచ బాల్యం

ఆర్. వెంకట్ రెడ్డి

జాతీయ కన్వీనర్, ఎం. వి. ఫౌండేషన్

మునగాల,నీలగిరివార్త: నవంబర్ 20

మునగాల:ప్రపంచ వ్యాప్తంగా నవంబర్ మాసాన్ని బాలల హక్కుల పరిరక్షణ మాసంగ ఘనంగా జరుపుకుంటారు. నవంబర్ 20 తేదీ 1989వ సంవత్సరం ఐక్యరాజ్య సమితిలో బాలల హక్కుల ఒడంబడికను ఆమోదించిన రోజు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి బిడ్డ రక్షణ, గౌరవం మరియు అభివృద్ధికి మన నిబద్ధతను పునరుద్ఘాటించే సమయం ఇది. ఒక్క అమెరికా తప్ప దాదాపు అన్ని ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల ఆమోదం పొందిన అతి ముఖ్యమైన ప్రతిష్టాత్మకమైన ఒడంబడిక ఇది. ప్రపంచ దేశాల నాయకులు బాలలకు చేసిన వాగ్దానాలన్నీ మరచిన కారణంగా 2025 సంవత్సరంలో వివిధ దేశాలలోని లక్షలాది మంది పిల్లలు యుద్ధం, ఆకలి, అనారోగ్యం మరియు నిర్వాసితులై భయానక పరిస్థితులను అనుభవిస్తున్నప్పుడు బాలల స్థితిగతులను అర్థం చేసుకోకుండా వేడుకలు జరుపుకోవడం అర్థరహితం.యుద్ధ భూములలో బాల్యం బలి.గాజా నుండి సూడాన్ వరకు, ఉక్రెయిన్ నుండి మయన్మార్ వరకు మరియు ఆఫ్రికా మరియు ఆసియా దేశాలలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న సాయుధ సంఘర్షణలతో పాటు పాలకుల నిర్లక్ష్యానికి గురి అవుతూ ఆకలితో బాల్యం ఛిద్రమౌతున్నది. యుద్దాలలో పిల్లలు చంపబడుతున్నారు.గాజా/వెస్ట్ బ్యాంక్ తీవ్రమైన యుద్ధం. వేలాది మంది పిల్లలు మరణించారు. సూడాన్ లో కరువుతో పిల్లలతో సహా 10 మిలియన్లకు పైగా స్థానభ్రంశం చెందారు. మయన్మార్ లో అంతర్యుద్ధం. డి.ఆర్. కాంగో తూర్పున సాయుధ పోరాటంలో పిల్లల నియామకం సహెల్ ప్రాంతంలో (మాలి, బుర్కినా ఫాసో, నైజర్) ఉగ్రవాదం మరియు తిరుగుబాట్లతో ఆకలి మరియు పాఠశాలలు అసురక్షితంగా మారాయి. సోమాలియాలో కొనసాగుతున్న సాయుధ పోరాటం, కరువు, ఇథియోపియా టిగ్రేలో సంఘర్షణ, నైజీరియా బోకో హరామ్ హింస పాఠశాల కిడ్నాప్‌లు, హైతీ ముఠా యుద్ధాలు మరియు రాష్ట్ర పతనం, పాఠశాలకు వెళ్లలేని పిల్లలు.ఆఫ్ఘనిస్తాన్ సంఘర్షణ తాలిబాన్ నియంత్రణతో బాలికలకు విద్య నిరాకరించబడింది, మొజాంబిక్ లో తిరుగుబాటు పిల్లలు నిరాశ్రయులయ్యారు, లెబనాన్-ఇజ్రాయెల్ సరిహద్దు దాడులబీ పాలస్తీనా శరణార్థులు (లెబనాన్, జోర్డాన్, సిరియాలలో) కొనసాగుతున్న దీర్ఘకాలిక స్థితిలేనితనం కొనసాగుతుంది.

**ఆకలి రాజ్యాలు: పోశాకాహార లోపంతో బాల్యం:**

గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2025 నివేదిక ప్రకారం ప్రపంచంలో 67 కోట్ల మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారాని వెల్లడించింది. ఇందులో పిల్లల ఆకలి చెప్పనలవి కాదు. ఆహార ఉత్పత్తి పెరిగినంత మాత్రాన అదరికి ఆహారం అందుతుందనే గ్యారంటీ లేదని ఈ నివేదిక ద్వారా తెలుస్తుంది. పేదరికము, యుద్ధా లు, ఆస్థిర ఆర్థిక పరిస్థితి, బలహీనమైన పాలనా వ్యవస్థలు ముఖ్య కారణంగా తెలుస్తుంది. అతి ఆకలితో అలమటిస్తున్న పది దేశాలు ఆఫ్రికా ఖండంలోనే ఉండడం విచారకరం. అతి ఖనిజ సంపద గల ఈ దేశాలలో బాలలు ఆకలికి గురికావడం అన్యాయం. సోమాలియా,సౌత్ సూడాన్, కాంగో. మడగాస్కర్ ,హైతీ,చాద్, సేటరాల ఆఫ్రికన్ రిపబ్లిక్. నైజీరియా మరియు పాపువా న్యూ జీని దేశాలు మొదటి పది స్థానాలలో నిలిచాయి. అంతే కాకుండా ఇథియోపియాలో కొనసాగుతున్న తీవ్రమైన ఆకలి మరియు పోషకాహార లోపం, నైజర్ లో తీవ్రమైన ఆహార అభద్రత లోపం, పిల్లల ఎదుగుదలలో పెరుగుదల లేకపోవడం, ఆఫ్ఘనిస్తాన్ లో ఆర్థిక వ్యవస్థ పతనం ఆకలి సంక్షోభం దాదాపు మిలియన్ల మంది పిల్లలను ప్రభావితం చేస్తుంది. గాజా స్ట్రిప్ దిగ్బంధనం మరియు విధ్వంసం, ఆహారం, నీరు లేదా పాఠశాల విద్య లేని పిల్లలు. ఎరిట్రియా కొనసాగుతున్న అణచివేత మరియు పేదరికంబీ పిల్లల పోషకాహార లోపం మరియు బలవంతపు శ్రమ. యెమెన్ లో ప్రపంచంలోనే అత్యంత దారుణమైన ఆకలి తో అలమటిస్తున్నారు. మధ్య-ఆదాయ దేశాలలో కూడా, అసమానత, స్థానభ్రంశం మరియు ఆర్థిక షాక్‌ల కారణంగా పిల్లల ఆకలి మరియు పోషకాహార లోపంతో పెరుగుతున్నారు.

**భరోసా లేని బాల భారతం :**

భారతదేశంలో పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. భారత్ ఆర్థికంగా ఎంతో పురోగమిస్తున్నదని చెప్పుకున్నా గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2025 నివేదిక ప్రకారం మన దేశం 125 దేశాలలో సీరియస్ క్యాటగిరి దేశాల సరసన 102వ స్థానంలో ఉంది. ప్రపంచం లోనే అతి పెద్ద ఆహార ఉత్పత్తి చేసే దేశమైన కూడా ఆకలి సవాళ్లను ఎదురుకుంటుంది. కోట్ల మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. దేశంలో వివిధ ప్రాంతాలలో కరువు కాటకాలతో బాధ పడుతున్నారు. అసమాన ఆహార పంపిణీ ఈ పరిస్థితికి కారణం. మణిపూర్ జాతుల మధ్య జరిగిన ఘర్షణలలో వేలాది మంది పిల్లలు నిరాశ్రయినారు, మత విద్వేష ఘర్షణలలోభారత్ మొదటి స్థానంలో ఉందని ఈ మధ్య ప్యూ నివేదిక వెల్లడి చేసింది, ఉగ్రవాద దాడులలో తల్లి దండ్రులను కోల్పోయి అనాథలవుతున్నారు. దేశంలో వివిధ ప్రాంతాలలో పారా మిలటరీ దళాలకు సాయుధ సమూహాల మధ్య ఘర్షణలలో పిల్లలు నలిగిపోతున్నారు. కోట్లాది మంది వలసల కుటుంబాలతో పిల్లలు విద్యను కోల్పోవడమే కాకుండా బాలకార్మికులుగా మారుతున్నారు. 28 కోట్ల మంది ఆరు నుండి పద్దెనిమిది ఏళ్ల వయసు పిల్లలలో దాదాపు అయిదు కోట్ల మంది పిల్లలు పాఠశాలలో లేరని ఇటీవల విడుదల చేసిన ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి. ఎంత అభివృద్ధి చెందిన రాష్ట్రమైనా తలసరి ఆదాయం అన్నీ రాష్ట్రాల కంటే అధికంగా ఉన్నా ప్రతి రాష్ట్రంలో వెనుక వేయ బడ్డ ప్రాంతాలు ఉన్నాయి. ఆ ప్రాంతాలలో పిల్లల పరిస్తితి దయనీయంగా ఉంది. బాలల హక్కులు పెద్ద సంక్షోభం లో పడ్డాయి.

**నైతిక వైఫల్యం :**

ఈ సంక్షోభ కాలంలో కోట్లాది మంది పిల్లలు తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఆకలితో అలమటిస్తున్నారు. వారికి వాగ్దానం చేసిన అత్యంత ప్రాథమిక హక్కు అయిన జీవించే హక్కు, నేర్చుకునే హక్కు, రక్షణ పొందే హక్కు ,స్వేచ్ఛగా ఉండే హక్కు మరియు కలలుకనే హక్కును నిరాకరిస్తున్నారు. ప్రతి ధ్వంసమైన పాఠశాల, ధ్వంసమైన దవాఖాన, ప్రతి శరణార్థి శిబిరం, ప్రతి ఖాళీ తరగతి గది ఈ నిరాకరణకు అద్దం పడుతున్నాయి. పెద్దలు సృష్టించిన సంఘర్షణలలో పిల్లలు చనిపోతున్నప్పుడు మనం బాలల హక్కుల పరిరక్షణ దినోత్సవాలను జరుపుకో వడంలో అర్థం లేదు. బాలల హక్కులపై ఐక్యరాజ్యసమితి వడంబడికను ఆమోదించినప్పటికి, దేశాలు యుద్ధాలను ప్రకటించడం అంతర్గత సాయుధ పోరాటాలకు మద్దతు ఇవ్వడం లేదా తటస్థంగా ఉండడంతో బాలల హక్కులను కాపాడుతామని ప్రతిజ్ఞ చేసిన ఒడంబడికను ఉల్లంఘిస్తున్నాయి. పాఠశాలపై, ఆసుపత్రుల పై పడే ప్రతి బాంబు, ఆహారం మరియు మందులను నిరాకరించే ప్రతి దిగ్బంధనం, విద్య లేకుండా చేసే ప్రతి సాయుధ ఘర్షణ ,తల్లిదండ్రులను కోల్పోయి అనాథలై నిరాశ్రయులైన బిడ్డల పరిస్థితికి ప్రపంచ సమాజం యొక్క నైతిక వైఫల్యమే అని గుర్తించాలి.



**ప్రపంచ దేశ నాయకులారా !**

ఈ నవంబర్ మాసాన్ని బాలల హక్కుల రక్షణలో ఒక ముఖ్య మార్పు కు నాంది పలకండి. ఉదాసీనత నుండి చర్యకు, నిశ్శబ్దం నుండి కార్యాచరణకు, యుద్ధం నుండి శాంతికి అనే సందేశాన్ని ప్రతిధ్వనించనివ్వండి. అన్ని యుద్ధాలను ఆపండి. ప్రతి బిడ్డకు పౌష్టిక ఆహారం అందించండి. పాఠశాలలు సైనిక చర్యలతో ద్వంసం చేయకుండా పిల్లలతో భర్తీ చేయదానికి పూనుకోండి. అన్ని యుద్ధాలు మరియు వివధ దేశాలలో జరుగుతున్న సాయుధ చర్యలను వెంటనే ఆపి ఆకలి లేని బాల్యం కోసం కృషి చేయాలి. ప్రతి బిడ్డ శాంతి, విద్య మరియు మనుగడ హక్కును కాపాడాలని ప్రపంచ నాయకులకు అంతర్జాతీయ సంస్థలకు మరియు పౌర సమాజానికి విజ్ఞప్తి. బాలల హక్కుల దినోత్సవం ఒక రోజు జరుపుకునే సంబరాలు కాకుండా బాలల హక్కుల పరిరక్షణ కోసం ఒక ఉద్యమంగా మారి ఛిద్రమౌతున్న బాల్యాన్ని కాపాడుదాం.

ఆర్. వెంకట్ రెడ్డి
జాతీయ కన్వీనర్,ఎం. వి. ఫౌండేషన్

# పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తిని పెంచాలి

## జిల్లా పౌర సంబంధాల అధికారి గౌస్

## గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభలో డిపిఆర్ఓ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 20:**

పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొల్పాలని డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్ అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల మన వ్యక్తిత్వం పెరుగుతుందని అన్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో పుస్తక పఠనం అలవాటు పెంచాలని అన్నారు. పుస్తకాలు జ్ఞాన ధనాగారాలని, పుస్తకాలు లభించే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయంలో ఉద్యోగార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలు ఏర్పాటు చేశామని, అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. పుస్తకాలు మనసుకు దివిటీలని, భవిష్యత్ తరాలు జ్ఞానం వైపు నడవాలంటే ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలుగా నిలవాలని డిపిఆర్వో తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కటుకోజ్వల రమేష్ రచించిన మరో గ్రంథా లయ ఉద్యమం కవితను డిపిఆర్వో



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. కరుణ కుమారి, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెవిఎస్ఎల్ఎన్. రాజు, కార్యదర్శి ఎం.డి. ఇమామ్, ఉద్యోగులు జె. భాస్కర్, సిహెచ్. శ్రీనివాస్, వి. అఖిల్, ఎం. రోహిత్, ఎస్. లలిత కుమారి, కె. విజయకుమారి, బి. నాగలక్ష్మి, ఎం. సుమలత, కె. రవిబాబు, బి. బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఊకల్ ఎఫ్ ఏ సి ఎస్ సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన

## 72వ అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు వేడుకలు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారం గీసుగొండ మండలం ఊకల్ ఎఫ్ ఏ సి ఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు వేడుకల్లో పాల్గొని,అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనకు మనం అభివృద్ధి చేసుకునే వ్యవస్థ సహకార వ్యవస్థ అని, వ్యవసాయ రంగానికి సహకార వ్యవస్థ చాలా అవసరం అన్నారు.ఆధునిక వ్యవసాయ యంత్రాలను అందించడం, రైతులకు సాగు విధానం, ఆధునిక వ్యవసాయం, తదితరా అంశాలకు సహకార సంఘాలు తోడ్పడతాయన్నారు.రైతులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని, ప్రభుత్వ సహకార సంఘాలు బలోపేతం చేసుకోవాలని అన్నారు.ప్రతి ఒక్క కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ప్రభుత్వం లక్ష్యం అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.దేశ ఆర్థిక పరిస్థితి వ్యవసా



యంపై ఆధారపడి ఉందని, సహకార వ్యవస్థ ద్వారానే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, బ్యాంకింగ్, తదితర సేవలు అందిస్తున్నారన్నారు.మహిళల ఆర్థిక వ్యవస్థ పరకాల మహిళా డైరీ ఏర్పాటుకు కృషి చేస్తుందని, రైతు కుటుంబాలు గౌరవంగా ఉండాలంటే, సహకార సంఘాలు బలోపేతం కావలసి ఉందన్నారు.అలాగే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలని, చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అన్నారు

# స్వచ్ఛ ఆటో లు ప్రతి గృహం నుండి చెత్త సేకరణ చేయాలి

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్. 60 వ డివిజన్ లో క్షేత్ర స్థాయిలో పరిశీలనలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్వచ్ఛ ఆటో లు వారికి కేటాయించిన జాబితాలోని ప్రతి గృహం నుండి చెత్త సేకరణ చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.గురువారం నగర పరిధి 60 వ డివిజన్ పరిధి లోని ఎస్ బి హెచ్ కాలనీ, టీచర్స్ కాలనీ ఫేజ్ 1,2, విజయ పాల్ కాలనీ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా 60 వ డివిజన్ పరిధిలో ఉన్న ఆరు ఆటోల రూట్ల నిర్వహణను పరిశీలించి, అందులో 5 ఆటోలు సుమారు 95% పని చేస్తున్నాయని మిగతా ఆటో 65% మాత్రమే ఉందని గుర్తించిన కమిషనర్ రెగ్యులర్ గా ఆటో క్షేత్ర స్థాయిలో నిర్దేశిత చెత్త సేకరణ చేయాలని హెచ్చరించారు. చెత్త ను మొత్తం కలిపి కాకుండా తడి పొడి గా వేరు చేసి అందించేలా చూడాలని అన్నారు. ఎస్బి హెచ్ కాలనీని సందర్శించే క్రమం లో తమ ప్రాంతం లోతట్టు గా ఉందని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకోరాగా ఈ ప్రాంతం లో డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈఈ నీ ఆదేశించారు. టీచర్ కాలనీ ఫేజ్ 2 లో ఆక్రమణలను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా టి పి బి ఓ ను పరిశీలించి విచారణ నివేదిక సమర్పించాలని



సూచించారు.ఈ ప్రాంతాల్లో రూట్ ఆప్టిమైజేషన్ బాగుందని, కాని చెత్త ను వేరుగా అందించడం లేదని అట్టి అంశం పై దృష్టి సారించాలని కమిషనర్ అన్నారు. బయో కంపోస్ట్ యూనిట్ లు సక్రమం గా నిర్వహించాలని కమిషనర్ ముఖ్య ఆరోగ్యాధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ రవి కుమార్, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గేయానికి 150 ఏళ్ళ వందేమాతరం సందర్భంగా

## కాశిబుగ్గ కాశి విశ్వేశ్వర దేవాలయం ఎదుట.గీతాన్ని ఆలపించిన కాశిబుగ్గ బిజెపి మండలం పార్టీ శ్రేణులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారతీయ జనతా పార్టీ కాశిబుగ్గ మండలం అధ్యక్షులు అపురూప రజనీష్ నేత ఆధ్వర్యములో కాశీ విశ్వేశ్వరా స్వామి దేవాలయం ఎదురుగా వున్న గాంధీ విగ్రహం దగ్గర వందేమాతరం గేయాన్ని అందరం కలిసి ఆలపించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ మాట్లాడుతూ వందేమాతరం "150" వ వార్షికోత్సవాల సందర్భంగా,ఈ గీతం దేశభక్తి,ఐక్యతను, స్వతంత్ర పోరాటములో దాని ప్రాముఖ్యతను చాటి చెప్పే ప్రసంగాలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయి అని అన్నారు వందేమాతరం కేవలం ఒక గీతం కాదని ,స్వతంత్ర సమర యోధుల త్యాగాలకు దేశ భక్తికి ప్రతీక అని ప్రసంగ కర్తలు మరి నొక్కి చెప్పారు అని అన్నారు యువత ఈ గీతం యొక్క ప్రాముఖ్యత ను తెలుసు కుని, దేశాన్ని ఐక్యంగా ఉంచడంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు అదే విధంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ మాట్లాడుతూ 1875 లో బంకిం చంద్ర చటర్జీ రాసిన ఈ గీతం,ఆనంద మఠం నవల నుండి తీసుకోబడింది అని అన్నారు ఈ గీతం భారత స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని ప్రజలను ఏకం చేసింది అని అన్నారు ఈ గీతం దేశ ప్రజల భావోద్వేగలను ప్రతిబింబిస్తుంది ఐక్యతను పెంచుతుందని అని అన్నారు.ఈ కార్యక్ర



మంలో రాష్ట కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ సా,జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్ ,జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి , పేర్థ ఆనంద్,జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రపు సత్యనారాయణ,ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళి కృష్ణ, జిల్లా కో ఆపరేటివ్ కన్వీనర్ కందుకూరి శ్రీనివాస్,మజ్దూర్ సంఘ్ జిల్లా కన్వీనర్ చింతం రాజు ఓబీసీ జిల్లా నాయకులు సిద్దోజు శ్రీనివాస్,కోట సతీష్,మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు రాకేష్, ఉపాధ్యక్షులు మామిడాల సతీష్,పైర్థ సాజన్ మరియు నాయకులు అల్లి అజయ్,అరికాల రవి,మడిపెల్లి నాగరాజు గౌడ్,గోగికర్ క్రాంతి,ముచ్చర్ల ప్రభాకర్, బ్రహ్మం చారి, చింతమూరి రాము,పగడాల అశోక్, పళంకొండ కోటి, ప్రణవ్, శివ,కార్తీక్ ,అదేవిధంగా స్టాండర్డ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే మనందరి లక్ష్యం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



డ్రగ్స్ రహిత సమాజమే మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణకై చేపట్టిన చర్యల్లో భాగంగా, మత్తు పదార్థాల వినియోగించే వారితో పాటు, వీటిని విక్రయాలకు పాల్పడే వారిని గుర్తించేందుకు, అలాగే యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని తెలిపే విధంగా డ్రగ్స్ కంట్రోల్ టీం అధ్వర్యంలో సే నోటు డ్రగ్స్ నినాదంతో రూపొందించిన ప్రచార గొడ పత్రికలను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం అధికారులతో కలసి కమిషనరేట్ కార్యాలయములో అవిష్కరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, యువత భవితవ్యాన్ని కాపాడుకోవడం మనందరి ప్రధాన కర్తవ్యమని, మత్తు పదార్థాల నియంత్రణలో ప్రజలు సైతం పరోక్షంగా తమ వంతు సహకారాన్ని అందించాల్సి వుంటుందని. ఇందుకోసం ఎవరైన మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగాలకు పాల్పడితే తక్షణమే 8712584473, 8712685299 నంబర్లకు సమచారం అందించి డ్రగ్స్ రహిత సమాజంకై మీరు భాగస్వాములు కావాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిపిపి రవి, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి, ఆర్.ఐ శివకేశవులు, ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్.ఎస్.ఐలు పూర్ణచందర్ రెడ్డి, మనోజ్ రెడ్డి,నాగరాజు, ర్యాపిడో సంస్థ ప్రతినిధులు దర్గారావు,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రీజోనెన్స్ విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహనా సదస్సు

## నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం ఏసీపీ సత్యనారాయణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ల డ్రైవర్లు సీటు బెల్టు కచ్చితంగా ధరించాలి. మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే.వాహనాలకు నెంబర్ ప్లేట్లు తప్పనిసరి విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలి ఏసీపీ పిలుపు.విద్యార్థినిల రక్షణకు పోలీస్ శాఖ భరోసా ఆకతాయిల ఆటకట్టించేందుకు షీ టీమ్స్ సిద్ధం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత.అవగాహన సదస్సులో పాల్గొన్న రీజోనెన్స్ కాలేజీ యాజమాన్యం, వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.



# నగరంలోని షాపింగ్ మహల్ లో నిర్వహించిన హెల్త్ క్యాంపులో పాల్గొన్న

## గ్రేటర్ వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లో వరంగల్ చౌరస్తాలో వైభవ లక్ష్మి షాపింగ్ మాల్ నందు ఆర్ వి మెడికల్ సర్వీస్ హెల్త్ క్యాంప్ ప్రారంభోత్సవ లో పాల్గొన్న వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ప్రదీప్ డాక్టర్ కృష్ణ చైతన్య సుధీర్ కుమార్ రమేష్ భార్గవ్ రఫీ తదితరులు పాల్గొన్నారు.





# నేడు భక్త రామదాసు కళాక్షేత్రంలో అందెశ్రీ సంస్మరణ సభ

**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 20:**

విశ్వకవి,రచయిత, తెలంగాణ గేయ రచయిత,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సాంస్కృతిక ఉద్యమ నాయకులు, తన పాట,మాట,ఆటలతో తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయిన మహాకవి అందెశ్రీ సంస్మరణ సభను ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శుక్రవారం సాయంత్రం 5:00 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని అందెశ్రీ అభిమానులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.కాశీం, అరుణోదయ అధ్యక్షురాలు విమలక్క, ప్రజా కవి జయరాజు, ప్రజా కవులు గాయకులు ఏపూరి సోమన్న, అరుణోదయ నాగన్న పరకాల హాజరవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ఉద్యమకారులు,ప్రజాసంఘాల నాయకులు, ప్రజాస్వామికవాదులు, కవులు,కళాకారులు కోరారు. మహిళలు,విద్యార్థి సంఘాలు, జర్నలిస్టులు,ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు,డాక్టర్లు, లాయర్లు,ప్రజలు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అర్జున శంభాల చిత్ర యూనిట్ సభ్యులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన భద్రకాళి దేవస్థానాన్ని గురువారం ఉదయం ప్రముఖ తెలుగు సినీ హీరో ఆది సాయికుమార్, అర్జున శంభాల చిత్రం యూనిట్ వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం స్నపన మండపంలో భద్రకాళి శేషు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త శ్రీ తొనుపునూరి వీరన్న తదితరులున్నారు. దేవ స్థానాన్ని సందర్శించు వికలాంగులకు ఈ రోజు ఉదయం కీ?శే? వేముల అనసూయ కుమారులు వేముల రాంచంద్రం, శ్రీనివాసులు, దేవస్థాన ధర్మకర్త కటకం రాములు ఒక వీల్ చైర్ దేవాలయ కార్య నిర్వహణాధికారి రామల సునీత సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, శ్రీ జారతి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ఉన్న టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ ఫేస్ హైకోర్టు కొట్టివేత

వరంగల్ జిల్లా బీజేపీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు

బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



కేంద్ర మంత్రి బండి సంజయ్ పై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టెన్త్ పేపర్ లీకేజ్ నమోదు చేసి అరెస్టు చేశారు. ఆ కేసు కు సంబంధించిన లీకేజీ కేసుకు సంబంధించిన వివరాలను విచారించి కోర్టు కోర్టు కొట్టు వేసిన సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్ మాట్లాడుతూ తప్పుడు కేసులు ఎప్పుడు న్యాయస్థానల్లో నిలబడవు అని బిఆరెస్ అరాచక పాలనలో బీజేపీ అగ్రనేతలపై తప్పుడు కేసులు బాణయించి శూనకానందం పొందారనీ.పూర్తి నిరాధారమైన కేసుగా తోసిపుచ్చిన హైకోర్టుఉదయం 9 గంటలకు హిందీ పరీక్ష అయితే అర్ధరాత్రి బండి సంజయ్ పై కేసు పెట్టి అరెస్ట్ చేసిన పోలీసులు దాదాపు రెండు గంటలపాటు పోలీసులు, కార్యకర్తల మధ్య ఘర్షణ మరుసటి బండి సంజయ్ అత్తమ్మ కర్మకాండ కార్యక్రమాలున్నాయని చెప్పినా వినని పోలీసులుఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడని కూడా చూడకుండా అమానుషంగా వ్యవహరించిన పోలీసులుఅర్ధరాత్రి నుండి తెల్లవారు జాము వరకు కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ జిల్లాల్లోని అనేక పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పిన పోలీసులురాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తల ఆందోళన కార్యకర్తలకు భయపడి బొమ్మల రామారాం పోలీస్ స్టేషన్ లో ఉంచిన పోలీసులు బండి సంజయ్ అక్రమ అరెస్ట్ పై అప్పట్లోనే అమిత్ షా, నడ్డా తీవ్ర ఆగ్రహం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టిన బీజేపీ శ్రేణులు హైకోర్టు తీర్పు నేపథ్యంలో బీజేపీ శ్రేణుల సంబురాలుప్రజా సమస్యలపై పోరాడుతున్న బండి సంజయ్ పై ద్వేషంతో అకారణంగా కేసులు పెట్టి వేధించిందన్న అన్నారు. బీజేపీ నాయకులు హైకోర్టు తీర్పు బీఆర్ఎస్ కు చెంప పెట్టు.

# పేదల ప్రజల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

బాధిత కుటుంబానికి రూ.2,00,000/- కాపీనీ.

కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు.

ఆపధకాలంలోఅండగా నిలిచిన ఎమ్మెల్యేనాగరాజుకి కృతజ్ఞతలు తెలిపిన.

మామిండ్ల కొమురయ్య కుటుంబ సభ్యులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన మామిండ్ల కొమురయ్య అనారోగ్య సమస్య తో బాధపడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి నుంచి రూ.2,00,000 (2లక్షల రూపాయలు) ఎల్ఓసి కాపీనీ గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి లో చికిత్స కోసం మామిండ్ల కొమురయ్య కుటుంబ సభ్యులకు కాపీనీ అందజేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు.నా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దు విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మామిండ్ల కొమురయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.



# నెహ్రూ ఆశయ సాధనకు కృషి చేయాలి

నగర మేయర్ గుండు సుధారాణి.

బాలల హక్కుల వారోత్సవాల ముగింపు ఉత్సవం ముఖ్య అతిథి గా పాల్గొన్న మేయర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఆశయ సాధనకు కృషి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు.గురువారం ఆటో నగర్ లో గల ప్రభుత్వ బాలల పరిశీలక గృహం లో బాలల సంక్షేమం సంస్కరణల సర్వీసులు వీధి బాలల సంక్షేమ శాఖ వరంగల్ వారి ఆధ్వర్యం లో నిర్వహించిన బాలల హక్కుల వారోత్సవాల ముగింపు ఉత్సవానికి నవంబర్ 14 నుండి 20 వరకు మేయర్ ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ పిల్లలు తమ భవిష్యత్తును ఉజ్వలం గా తీర్చి దిద్దుకోవడానికి కృషి చేయాలని మాజీ ప్రధాని నెహ్రూ చూపిన బాటలో నడవాలని ఉత్తమ పౌరులుగా సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని అవకాశాలను అందిపుచ్చుకోవాలని,మత్తు పదార్థాలకు దూరం గా ఉండాలని ఉన్నతం గా ఎదగడానికి అవసరం ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జువైనల్ జస్టిస్ బోర్డ్ సభ్యులు గోపికా రాణి, సుభాష్ సూపరిండెంట్ రమణ మూర్తి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.




# 40వ డివిజన్లోనీ విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ

రంగసాయిపేట సబ్స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టిన.డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, బిఆర్ఎస్ కార్యకర్తలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

డివిజన్లోని విద్యుత్ సమస్యలను త్వరగా అధికారులు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టు తామని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి హెచ్చరించారు గురువారం రోజున రంగ సాయిపేట ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ కార్యాలయం ముందు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడినారు డివిజన్ లో కరెంటు సంబంధించిన పనులు చేపట్టడంలో ఎలక్ట్రికల్ అధికారులు విఫల మయినారన్నారు మొక్కుబడిగా పనులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారన్నారు డివిజన్లో అనేక సంవత్సరాల క్రితం వేసిన ఇనుప స్థంబములు తృప్పు పట్టి కిందపడే అవకాశాలు ఉన్నాయని అలాగే సిమెంట్ స్థంబములకు ఉన్నకొన్ని సలాకలు బయటకు వచ్చినాయి అని వర్షాకాలంలో స్తంభములను తాకితే షాక్ కొట్టడం జరుగుతుందని అధికారులకు తెలియపరిచిన పట్టించుకోవడం లేదన్నారు డివిజన్లో తరచుగా కరెంటు నిలిచిపోతుందని డివిజన్లో కొత్తగా గృహాలు నె లుస్తున్నందున కరెంట్ లో వోల్టేజ్ తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డీకే నగర్ లోని ఇండ్ల మీదుగా వెళ్లిన 11 కెవి 33 కెవి లైన్లను తొలగించాలని డివిజన్లో కొన్ని చోట్ల చాలా కిందికి విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని ఆయన అన్నారు దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు ఇప్పటికైనా డివిజన్లోని పాత ఇనుప స్తంభములను సిమెంటు స్తంభములను తొలగించాలని లో వోల్టేజి ప్రాబ్లం ఉన్న ప్రాంతంలో నూతనంగా ట్రాన్ఫార్మరములు వేయాలని నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని డీకే నగర్ లో11 కెవి 33 కెవి వైర్లను తొలగించాలన్నారు అధికారులు స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని లేనియెడల బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని అధికారులను కార్పొరేటర్ మరుపల్ల రవి హెచ్చరించినారు ఇట్టి ధర్నాలో పెద్ద ఎత్తున నినాదాలు చేసినారు ఎలక్ట్రికల్ ఏ డి ఈ పాలడుగు చంద్రమౌళి కివినతి పత్రం ఇచ్చినారు మిల్స్ కాలనీ ఎస్సై శ్రవణ్ కుమార్ ఆందోళనకారులను ధర్నా విరమింప చేసినారు ఇట్టి ధర్నా కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూజారి విజయ్ కార్యదర్శి వనం కుమార్ బూత్ కన్వీనర్లు మరుపల్ల గౌతం శెట్టి మోహన్ పోలేపాక రాజన్ బాబు గజ్జి సాంబయ్య సాదుల రంజిత్ కళ్యాణపు వెంకటేశ్వర్లు గుల్లపల్లి కర్ణ సమీనా బేగం కుండె రాజు టం టం నరసింహ పోలెపాక మల్లేశం చీర రమేష్ జాటోత్ వెంకన్న గుడిమల్ల రవి, అన్న శ్రీనివాస్, కోరే సాంబమూర్తి, సాయి గౌడ, రాము ,ఆర్ రవి తదితరులు పాల్గొన్నారు




# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 11 మందికి రూ. 6 లక్షల 25 వేల విలువైన చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి నిజమైన వరమని చెప్పారు. ఎన్నో వేలాది పేద మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయనిధి అండగా నిలుస్తోందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సీఎం సహాయము అందేలా కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. సీఎం సహాయనిధి అందేలా కృషి చేసినందుకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య కి లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ పై ఉన్న టెన్త్ పేపర్ లీకేజ్ అక్రమ కేసు కోర్టు కొట్టేయడంతో

వరంగల్ నగర బీజేపీ శ్రేణుల సంబరాలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కేంద్ర మంత్రి బండి సంజయ్ గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ కేసు పెట్టారు. ఆ కేసు అక్రమం అని అప్పటి బిజెపి శ్రేణులు ధర్నాలు చేశారు. కేసు కోర్టులో విచారణ జరుగుతుంది ఇందులో భాగంగా గురువారం కోర్టు బండి సంజయ్ పై ఉన్న కేసును కొట్టివేయడంతో బిజెపి శ్రేణులు ఆనంద ఉత్సవాలతో వరంగల్ నగరంలోని చౌరస్తా కూడలిలో బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ సా,సముద్రాల పరమేశ్వర్,జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్ ,జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి , కనుకుంట్ల రంజిత్, గడల కుమార్,కుచన క్రాంతికుమార్,బైరి మురళి కృష్ణ,నోముల రతన్, గోగికర్ అనిల్, రాము, రాంచందర్, శిఖరి నాగరాజు, మహమ్మద్ రఫి, శివ,ముచ్చర్ల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.



# నేడు సమాచార కమిషనర్ అయోధ్య రెడ్డి రాక

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ అయోధ్య రెడ్డి శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే సమావేశానికి హాజరవుతున్నారు.శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు హనుమకొండ కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టం అమలుపై అధికారులతో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు.అనంతరం జిల్లాకు చెందిన రెవెన్యూ, మునిసిపల్ మొదలైన విభాగాల చట్టం కింద దాఖలు చేయబడిన అప్పీళ్లు / ఫిర్యాదులపై విచారణలు నిర్వహిస్తారనీ తెలిపారు.

# మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా బలపడటం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం"

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రభుత్వం అందించే చేయూతను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి ఆత్మకూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువులో 100 శాతం సబ్సిడీపై ఉచిత చేప పిల్లలను విడుదల చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువులో 100 శాతం సబ్సిడీపై ఉచిత చేప పిల్లలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున చేప పిల్లలను సరఫరా చేస్తూ 100 శాతం రాయితీపై ఇస్తున్నామన్నారు.మత్స్యకార జీవన విధానంలో పెను మార్పులు తీసుకు వస్తున్నామని, ప్రత్యక్షంగా మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికపరంగా బలోపేతం చేయడమే తమ లక్ష్యమని, పరోక్షంగా మన రాష్ట్రంలో చేపల ఉత్పత్తి పెరుగు తుందన్నారు.ఆత్మకూరు పెద్ద చెరువులో 7 లక్షల 35వేల పిల్లలను విడుదల చేసామన్నారు.పరకాల నియోజకవర్గం లో 227 చెరువులకు గాను మొత్తం 51.98 లక్షల చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రభుత్వం మహిళా సంఘాలకు 60 శాతం సబ్సిడీతో మొబైల్ షిప్ అవుట్లేట్లను ఇవ్వడం జరుగు తుందన్నారు.ప్రభుత్వం అందించే చేయూతను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో మత్స్యశాఖ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ శ్రీపతి , తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు సమస్యలపై సిపిఎండిమాండ్

**నీలగిరి వార్త వైరా:/**

మెంతు తుఫాను వల్ల భారీ వర్షాలు కురవడంతో వరి పంటలు చాలా దెబ్బతిన్నాయి. వరి ధాన్యం కూడా సరిగా చేతికి రాలేదు. వైరా వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సిపిఎం పట్టణ కమిటీ నాయకులు గురువారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు వెంటనే కుపన్లు ఇచ్చి వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు వెంటనే విడుదల చేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం అధికారులను డిమాండ్ చేశారు నాణ్యమైన సంచులను కూడా అందుబాటులో ఉంచాలని కూడా ఆయన ఈ సందర్భంగా కోరారు.



# గ్రామ పంచాయతీ ఎన్నికలకు ముందస్తు చర్యలు

ఓటర్ల జాబితా సవరణలో పాల్గొన్న ఎంపీడీవో తాహెరా బేగం, ఎంపీవో ప్రకాష్ .

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నవంబర్ 23న తుది ఓటర్ల జాబితా వెల్లడి .రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) కీలక ప్రక్రియను మొదలుపెట్టింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా (ఎలక్టోరల్ రోల్స్) పునఃప్ర చురణకు సంబంధించిన షెడ్యూల్ను విడుదల చేయగా, మండల స్థాయిలో ఈ ప్రక్రియను వేగవంతం చేయడంలో ఎంపీడీవో తాహెరా బేగం మరియు ఎంపీవో ప్రకాష్ చురుకుగా పాల్గొన్నారు.ఈ షెడ్యూల్ ప్రకారం, జిల్లాల పంచాయతీ అధికారులు పర్యవేక్షణలో మండల స్థాయిలో నవంబర్ 20, 2025 నాటికి ముఖ్యమైన పనులను పూర్తి చేయాల్సి ఉంది. ఓటర్ల నుంచి వ్యక్తిగత దరఖాస్తులను స్వీకరించడం, వాటిని పరిశీలించడం ఈ ప్రక్రియలో మొదటి అడుగు. ఈ సందర్భంగా, ఎంపీడీవో తాహెరా బేగం మరియు ఎంపీవో ప్రకాష్, సెప్టెంబర్ 2, 2025న ప్రచురించబడిన తుది జాబితాలో ఎటువంటి అడ్రస్ మార్పులు లేకుండా, జీపీఎస్ మ్యాపింగ్కు సంబంధించిన తప్పులను అధికారులు స్వయంగా (సుమోటో) సరిదిద్దే ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. నవంబర్ 22, 2025 నాటికి, మండల స్థాయిలో వచ్చిన అభ్యర్థనలు, అభ్యంతరాలు అన్నింటినీ పూర్తిగా పరిష్కరించాల్సి ఉంటుంది. ఎంపీడీవో తాహెరా బేగం, ఎంపీవో ప్రకాష్ ఈ పరిష్కార ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.నవంబర్ 23, 2025న జిల్లా పంచాయతీ అధికారులు గ్రామ పంచాయతీ మరియు వార్డు విభాగాలను స్పష్టంగా సూచిస్తూ, సవరించిన ఫోటో ఎలక్టోరల్ రోల్స్ను తుది జాబితాగా పునఃప్రచురించనున్నారు. ఈ ప్రక్రియ సజావుగా జరిగేందుకు మండల స్థాయి అధికారులు మాన్యువల్గా (చేతితో) మార్పులు చేసి, జాబితాను సిద్ధం చేయాలని కమిషనర్ ప్రత్యేకంగా ఆదేశించారు.



# కీలక కమిటీలో చోటు పొందిన చైర్మన్ ఎన్ బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న కీలక ఖనిజాలను గుర్తించి ఉత్పత్తి చేయడం కోసం జాతీయ స్థాయిలో ప్రత్యేక కమిటీని నీతి ఆయోగ్ బుధవారం నియమించింది. ఈ కమిటీకి చైర్మన్ గా ఐఐటి - ఐ.ఎస్.ఎం సంస్థ సలహాదారులు డాక్టర్ డీ.కే సింగ్ ఉండగా సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్ బలరామ్ సహా దేశంలోని మరో పది మందితో కమిటీ ఏర్పాటు చేశారు. 21వ దశాబ్దంలో కీలక ఖనిజాలకు అత్యంత ప్రాధాన్యత ఉన్న నేపథ్యంలో ఉపరితల గనులు, బర్డెన్ లో, గనుల్లో, థర్మల్ విద్యుత్ కేంద్రంలోని ప్లై యాష్, బాటమ్ యాష్, బొగ్గు సీముల్లో ఉన్న కనీసం పది రకాల కీలక ఖనిజాలను గుర్తించడం. దేశంలో కనీసం 20 ప్రదేశాలలో ఉన్న కీలక ఖనిజాలను గుర్తించి నమూనాలను పరిశీలన, ఉత్పత్తి కోసం అవకాశాలను పరిశీలించడం వంటివి ఈ కమిటీ అధ్యయనం చేయాల్సి ఉంటుందని, అధ్యయన నివేదికను ఏడాది లోగా సమర్పించాలని నీతి ఆయోగ్ పేర్కొంది. నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత ప్రోత్సహించే విధంగా ఈ కమిటీ చురుకుగా పనిచేయాలని సూచించింది. కీలక ఖనిజాల లభ్యత, విస్తరణ ఎంత ఉంది అనేది గుర్తించి, అనంతరం శాంపిల్ అనాలసిస్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కీలక ఖనిజాల ఉనికి నిర్ధారించబడినట్లైతే, పరిశ్రమల వారు సొంతగా కానీ లేదా ఉమ్మడి భాగస్వామ్యంతో ఇతరులతో కలిసి ఉత్పత్తి చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దీని పై లోతుగా అధ్యయనం చేసి సంపూర్ణ నివేదికను 12 నెలల లోగా సమర్పించాలని నీతి ఆయోగ్ కోరింది. సింగరేణి సంస్థ ఇప్పటికే కీలక ఖనిజాల రంగంలో దూకుడుగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్న నేపథ్యంలో సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్ బలరామ్ ను ఈ కమిటీలో నియమించారు. కీలక ఖనిజాల అన్వేషణ, అధ్యయనం, భవిష్యత్ అవసరాల అంచనా, వ్యూహాత్మక ప్రణాళికల విషయంలో సింగరేణి సంస్థ చురుకుదనం, ముందడుగు ఉన్న సమయంలో ప్రాధాన్యత లభించినట్లు భావిస్తున్నారు. దేశ కీలక ఖనిజ ప్రణాళికలను వేగవంతం చేయడంలో, స్వదేశీ వనరుల అభివృద్ధి, ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్యాల సాధనలో



సింగరేణి పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో, ఈ నియామకం సంస్థ ప్రతిష్టను మరింత పెంచుతుంది.

# మహాత్మ నగర్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు నేటి నుంచి

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లో (ఎల్ ఎం డి) నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు శుక్రవారం నుండి ప్రారంభమవుతాయని దేవాలయ కమిటీ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలియజేశారు. నవంబర్ 21, 22 23 వ తేదీ ల్లో దేవాలయ ప్రతిష్టా మహోత్సవ వేడుకలు , పూజ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్తా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ , మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, మహా కుంభాభిషేక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు హాజరయ్యే సమస్త భక్తులు, అయ్యప్ప స్వాములకు ఏలాంటి అసౌకర్యం , ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు చేపట్టినట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు అన్నప్రసాద వితరణ ఉంటుందని చెప్పారు. హిందూ బంధువులు, అయ్యప్ప భక్తులు ప్రతి ఒక్కరూ ఇట్టి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో పాల్గొని , శ్రీఅయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.



# ఘనంగా హైకోర్టు న్యాయవాది ఖాద్రి జన్మదిన వేడుకలు: అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారూ

### నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న మోయిన్ అహ్మద్

### ఖాద్రికి శుభాకాంక్షలు వెల్లువ

**వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

లింగంపేట్: హైదరాబాద్ హైకోర్టులో ప్రముఖ న్యాయవాదిగా సేవలందిస్తున్న లింగంపేట్‌కు చెందిన మహమ్మద్ మోయిన్ అహ్మద్ ఖాద్రి జన్మదిన వేడుకలు స్థానికంగా అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఖాద్రి గారి అభిమానులు, మిత్రులు, మరియు యువ నాయకులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు.ముఖ్య అతిథులుగా...లింగంపేట్ లో అభిమానులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనకు తమ అభిమానాన్ని చాటుకున్నారు. యువత ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, సమాజానికి ఆయన అందిస్తున్న న్యాయ సేవలు తమకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఖాద్రి తమను ఎలా ఆశీర్వదించి, ఉన్నత లక్ష్యాల దిశగా ప్రోత్సహించారని పేర్కొన్నారు.న్యాయవాది మోయిన్ అహ్మద్ ఖాద్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ, తనపై అభిమానం చూపించిన వారందరికీ కృతజ్ఞతలు యువత తమ భవిష్యత్తును సరియైన మార్గంలో నిర్మించుకోవాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో రవి గౌడ్ తో పాటు, పలువురు ముఖ్య నాయకులు మరియు అభిమాన యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




# కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

### వేములవాడ రూరల్ చందుర్తి మండలాల్లో పరిశీలన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లి వెంకటాంపల్లి, నమిలిగుండుపల్లి, చందుర్తి మండలం మూడపల్లి,ఆశిరెడ్డిపల్లి, రామన్నపేట, చందుర్తి, మల్యాల, నర్సింగాపూర్, కిష్టంపేట్, జోగాపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 నిర్ణయించిదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలనిద ళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు.



# సమన్వయంతో పని చేసి పనులు పూర్తి చేయాలి

### అభివృద్ధి పనులకు స్థలాలు గుర్తించాలి నిర్ణీత గడువులోగా అందుబాటులోకి తీసుకురావాలి

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### వేములవాడ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ఇతర అంశాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష

### హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు.వేములవాడ నియోజ కవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై రెవెన్యూ, నీటిపారుదల విద్యుత్ రహదారులు భవనాలు, పంచాయితీ రాజ్ గృహనిర్మాణ, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులతో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం సమీక్ష నిర్వహించారు.




# భీమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్ సందర్శనం భద్రతా సదుపాయాల ప్రారంభం

### ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వేములవాడ ఏఎస్పీ శేషాద్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి చేరుకున్న వారికి వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామివారి శేష వస్త్రం మరియు లడ్డు ప్రసాదం అందజేశారు.తరువాత ఆలయ భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలు, 15 హ్యాండ్ మెటల్ డిటెక్టర్లు, 5 డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ప్రభుత్వ విప్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. భక్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈ రామకృష్ణారావు ఆలయ ఏఈఓలు బ్రహ్మంగారి శ్రీనివాస్, జయకుమారి, జి. అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, శ్రీకాంతాచార్యులు, ఇతర ఆలయ ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యం లో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం

### జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవంను పురస్కరించుకుని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలు, సంస్థలు, విద్యాలయాల్లో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు సిరిసిల్ల సీడీపీఓ పరిధిలోని రగుడు అంగన్వాడీ కేంద్రంలో జిల్లా సంక్షేమ అధికారి హాజరై, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి ఆహార భద్రత చట్టం, విద్యా హక్కు చట్టం గురించి వివరించారు. లింగ నిర్ధారణ చేసి గర్భవిచ్ఛిత్తికి పాల్పడటం వల్ల బాలికల నిష్పత్తి తగ్గిపోవడం సమాజానికి పెను ప్రమాదమని, భవిష్యత్తులో అనేక అనర్థాలకు దారితీస్తుందని హెచ్చరించారు. గర్భిణీలు మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దివ్య, డీసీపీఓ కవిత, బీహబ్ కోఆర్డినేటర్ రోజా పాల్గొన్నారు.



# మార్కండేయ నగర్ అంగన్వాడీ కేంద్రంలో బాలల హక్కుల దినోత్సవ వేడుకలు

### ఐసిడిఎస్ సీడీపీఓ

### ఆదేశాల మేరకు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఐసిడిఎస్ సీడీపీఓ ఆదేశాల మేరకు బాలల దినోత్సవం సందర్భంగా వేములవాడ పరిధిలో మార్కండేయ నగర్ అంగన్వాడి స్కూల్లో తల్లులకు బాలల హక్కుల గురించి వివరించడం జరిగింది ఇందులో పాల్గొన్న వాళ్లు తల్లులు పిల్లలు గర్భిణీలు బాలింతలు అంగన్వాడి టీచర్ కే జ్యోతి ఆయమ్మ ఎన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ కృషి ఆదర్శప్రాయం - జిల్లా యంత్రాంగం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి 6వ.. జల పురస్కారాలలో మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు జిల్లా యంత్రాంగం శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎ. పి. ఓ.లు, ఉపాధి హామీ పథకం సిబ్బందితో కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి పురస్కారాలలో మొదటి 3 స్థానాలలో మంచిర్యాల జిల్లా స్థానం పొంది అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందిందని ఆనందం వ్యక్తం చేశారు.



# కోనరావుపేట హెడ్ కానిస్టేబుల్ పరమేశ్వర్ కన్నుమూత

### పోలీస్ శాఖ,మండల ప్రజల సంతాపం..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ పర మేశ్వర్ ఈరోజు అనారోగ్య కారణాల వలన కన్నుమూశారు కొంత కాలం గా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పోలీస్ అధికారులు సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.గత కొన్ని రోజులుగా పోలీస్ శాఖలో పనిచేస్తూ హెడ్ కానిస్టేబుల్ పరమేశ్వర్ ప్రజలకు నిస్వార్థంగా సేవలం దించారు.ఆయన తన విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, అంకితభావం ఎంతో మందికి ఆదర్శంగా నిలిచింది.ఆయన మృతి పోలీస్ శాఖకు ముఖ్యంగా కోనరావుపేట మండల ప్రజలకు తీరని లోటని అధికారులు పేర్కొన్నారు.పరమేశ్వర్ మృతి పట్ల జిల్లా ఉన్నతా ధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర పోలీస్ అధికారులు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తి ఇవ్వాలని ప్రార్థించారు.

# రైతులకు అండగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయి

### నిన్నటి వరకు 68,924.40 క్వింటాళ్లు వరి ధాన్యం కొనుగోలు చేశాం..

### ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతుల పక్షపాతిగా పనిచేస్తున్నాయని ప్యాక్స్ చైర్మన్ కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతిరెడ్డి మాట్లాడారు. వేములవాడ పరిధిలోని ఖరీఫ్ వర్షాకాలం కు సంబంధించిన వరి ధాన్యమును రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసామని, 10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రారంభించమన్నారు. ఇప్పటివరకు 68,924.40 క్విం టాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ప్రభుత్వ సహకారంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. వేములవాడ పరిధిలో ని, వేములవాడ కొనుగోలు కేంద్ర%శీ% లో 13,741.20 క్వింటాళ్ల వరిధాన్యం ధాన్యం శాత్రాజు పల్లి 1806.80 క్వింటాళ్లు వట్టెంల 9605.60 క్వింటాళ్లు బొల్లారం 2142.40 చెక్కపెల్లి 10,122.40 క్వింటాళ్లు, హన్మాజీపేట 3148.80 లింగంపల్లి 4538.80 క్వింటాళ్లు, మల్లారం 10,474 క్వింటాళ్లు, మర్రిపల్లి 2868.40 క్వింటాళ్లు, నూకలమర్రి 10,476 క్వింటాల్ల వరి ధాన్యాన్ని నిన్నటి వరకు కొనుగోలు చేశామన్నారు. రైతుల పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామని, సహకారం సంఘాలు రైతుల కోసమే పనిచేస్తాయని పేర్కొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంచే దేవాలయాలు ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : గ్రంథాలయాలు దేవాలయం లాంటివని పుస్తకాలు జ్ఞానాన్ని విజ్ఞానాన్ని తెలివిని పెంచేవి గ్రంధాలయాలు అని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.కొవ్వూరు పట్టణం లో ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ మరియు అక్షరాస్యత దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి కే సుగుణ కుమారి అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిధి గా శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు గ్రంథాయ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయాలను ఉద్దేశించి ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎక్కువ మార్కులు సంపాదించుకోవాలి అంటే చదువులే కాకుండా పోటీ పరీక్షలకు కూడా గ్రంథాలయంలో ఎన్నో పుస్తకాలు లభిస్తాయి అని చాలామంది గ్రంథాలయాలో పుస్తకాలు చదివి మంచి ఉద్యోగాలు సాధించారని తరచూ గ్రంథాలయాలలో పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానాన్ని విజ్ఞానాన్ని తెలివిని పెంచుకోవచ్చని అన్నారు.మున్సిపల్ తెదేపా ఫ్లోర్ లీడర్ సురపనేని చిన్ని మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని ప్రతి ఒక్కరు గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎల్ శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం రిటైర్డ్ ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ గ్రంథాలయానికి రు 6 వేలు విలువగల కాంపిటేటివ్ బుక్స్ బహుకరించారు.




ఈనెల 14వ తారీకు నుండి 19వ తారీకు వరకు జరిగిన వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు మరియు మోటివేటివ్ బుక్స్, నోట్ బుక్స్,ప్రశంసా పత్రం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు చేతుల మీదగా అందజేశారు వివిధ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు 60 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్జల్లి రామకృష్ణ కౌన్సిలర్ పి. మురళీకృష్ణ బి ముత్యాలరావు లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనమక జయరాజు గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు పేషంట్లకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో వరంగల్ వాస్తవ్యులు పోమార్ శ్రీనివాస్ లక్ష్మి దంపతులు గుజారాతీ సరోజన జ్ఞాపకార్థం అమావాస్య సందర్భంగా అందించిన సహకారంతో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ఉన్న 60 మంది ఇన్ పేషంట్లకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్ పాత సంతోష్ చింతపంటి శ్రీనివాస్ గుడిసె హరీష్ కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీగా :బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్కు చేరికలు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**



లింగంపేట మండలం పోల్కంపేట్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు తలారి యాదగిరి, అమ్మరి సాయిలు, తుకారాం, దుర్గ ప్రసాద్, సత్తయ్య ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు తనను ఆకట్టుకున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ప్రేరణనిచ్చాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వ ఎమ్మెల్యేతో పోల్చితే, ప్రస్తుత ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో జరుగుతున్న అభి వృద్ధి పనులు ఎంతో విస్తృతంగా, ప్రజల జీవితాలను మార్చే విధంగా ఉన్నాయని ఆయన ప్రత్యేకంగా తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, ఉచిత కరెంటు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయి అని అన్నారు. గతంతో పోల్చుకుంటే ఎన్నడూ లేని విధంగా పోల్కంపేట్ గ్రామంలో అభివృద్ధికి నాంది పలికింది. ఎమ్మెల్యే మదన్ మోహన్ వచ్చిన తర్వాతే గ్రామం నిజమైన అభివృద్ధి దిశగా అడుగులు వేసింది” అని పేర్కొన్నారుకాంగ్రెస్ కుటుంబంలోకి తలారి యాదగిరి, అమ్మరి సాయిలు, తుకారాం, దుర్గ ప్రసాద్, సత్తయ్య గారిని ఆహ్వానిస్తూ, ఎమ్మెల్యే మదన్ మోహన్ వారికి లికాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.

# తాళ్లపూడి శ్రీ పైడీ ఐటీఐలో జాబ్ మేళాలి

### నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

### జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్

### జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.డి.జీ. మురళి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**





తాళ్లపూడి మండలం శ్రీ పైడి ఐటీఐ శిక్షణ కేంద్రం ప్రాంగణంలో ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ జాబ్ మేళా నవంబర్ 21వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు శ్రీ పైడి ఐటీఐ ప్రాంగణంలో జరగనుందనీ తెలియ చేశారు. ఈ జాబ్ మేళాలో రాజేంద్ర ఎనర్జీ పవర్ సొల్యూషన్స్, ఎమ్.టి.బి. లిఫ్ట్స్, పాటిల్ గ్రూప్, క్వస్ కార్పొరేషన్ సంస్థలలోని పలు ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించ బడతాయనీ కె.హరీష్ చంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. 10వ తరగతి నుండి డిగ్రీ వరకు చదివిన అభ్యర్థులు, అలాగే అనుభవం ఉన్నవారు లేదా ఆసక్తిగలవారు 19 నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగి ఉంటే అర్హులు అన్నారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తామని తెలిపారు. జాబ్ మేళా లో పాల్గొనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు ముందుగానే నైపుణ్యం పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.డి.జీ. మురళి తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు బయో డేటా, ఆధార్ కార్డు, విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు వెంట తీసుకునీ రావాలని సూచించారు.

# మాధవరం పోలీస్ స్టేషన్ ను తనికి చేసిన జిల్లాఎస్పీ విక్రాంత్ పాటిల్

**మంత్రాలయం, నవంబర్ 20 (నీలగిరి వార్త)**

మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను పరిశీలించారు.రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు.డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. కేసులు నమోదుచేసి శిక్షలు పడేవిధంగా చేయాలన్నారు.ప్రాపర్టీ కేసులను చేధించి రికవరీలు చేయాలన్నారు.బాధితులు పోలీసు స్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోనీ సైబర్ నేరాలపై, మహిళ చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించాలనీ ఎస్పీ విక్రాంత్ పటేల్ పోలీస్ అధికారులకు సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డిఎస్పీ ఎన్.భార్గవి, డిసిఆర్ బి సిఐ.గుణశేఖర్ బాబు, మంత్రాలయం సిఐ రామాంజులు, మాధవరం ఎస్సై విజయ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 13 మండలాల్లో చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు

### జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మి నారాయణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో తేదీ 21 శుక్రవారం రోజున జిల్లాలోని 13 మండలాల్లో చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. నవంబర్ 7న పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో 8వ తరగతి నుండి ఒకరు 9వ తరగతి నుండి ఒకరు 10వ తరగతి నుండి ఒకరు మొత్తం ముగ్గురు మండల స్థాయిలో జరగబోయే మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని, మండల స్థాయిలో కన్వీనర్స్ కోకన్వీనర్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జన విజ్ఞాన వేదిక గత 36 సంవత్సరాలుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిసస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, వేసవి కాలంలో శీతల పానీయాలు వద్దు సహజపానియాలే ముద్దు అనే కార్యక్రమం మరియు మూఢనమ్మకాలు పై భానుమతి చేతబడి లాంటి వాటిపై అవేర్నెస్ కల్పిస్తున్నమన్నారు. విద్యార్థులకు సృజనాత్మక శక్తిని, తార్కిక ఆలోచనను పరిశీలించి, పరిశోధించి ప్రశ్నించే విధానాన్ని, శాస్త్రీయ స్వభావాన్ని పెంపొందిస్తుందని, కాబట్టి మండల స్థాయి చెకుముకి టెస్ట్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల నరేందర్, జింక శ్రీధర్ తదితరులు ఉన్నారు.



# మహిళల పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : ప్రతి మహిళ పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పమని డిఆర్డిఏ పిడి ఎన్ వీ వీ ఎస్ మూర్తి అన్నారు కొవ్వూరు పట్టణంలో మండల సమాఖ్య కార్యాలయంలో ఏపియం కె నిర్మల కుమారి ఆధ్వర్యంలో గురువారం కొవ్వూరు మండల వివోఏలు కొవ్వూరు,నల్లజర్ల,దేవరపల్లి, సీతానగరం,పెరవలి , ఐదు మండలాలకు సంబంధించి వెలుగు సిబ్బందికి 2026 - 27 సంవత్సర వార్షిక ప్రణాళిక శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పిడి ఎన్ వీవీ ఎస్ మూర్తి హాజరై సిబ్బందికి పలు సూచనలు చేశారు మంచి గ్రామాలుగా తయారవుటకు ఆరోగ్యం వ్యవసాయం సామాజిక భద్రత అక్షరాస్యత జీవనస్థితిగతులు ఇతర విషయాల గురించి అవగాహన కల్పించారు 2026 - 27 వార్షిక ప్రణాళిక తయారు చేసుకోవాలని దీనికి ఆర్థిక వనరు మానవ వనరులు ఉపయోగించుకోవాలని అన్నారు ప్రతి వివోఏ ముగ్గురిని మహిళా పరిశ్రమకు వేత్తలుగా తయారు చేయాలని మహిళల పరిశ్రమ వేత్తగా ఎదగాలని ఆయన అన్నారు. డిపిఎం సంపత్ కుమార్ హాజరై ప్రాజెక్ట్ సిబ్బందికి పలు సూచనలు చేశారు గ్రామ శాఖ అధ్యక్షులతో కలిసి సిబ్బందిని సమన్వయ పరుచుకునే వార్షిక ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి 5 మండలాల వెలుగు ప్రాజెక్ట్ సిబ్బంది ఏపీఎం సి సి లు ఎంఎస్ఏ లు ఎల్ సి లు పాల్గొన్నారు.



# జ్ఞానాన్ని విజ్ఞానాన్ని పెంచేవి గ్రంథాలయాలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానం తెలివితేటలు పెరుగుతాయని పలువురు అన్నారు గ్రంథాల అధికారి ఏ నగేష్ ఆధ్వర్యంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి ఈనెల 14 నుండి 20 తేదీ వరకు జరిగాయి జ్ఞానాన్ని మరింత మెరుగు పరచు కునేందుకు గ్రంథాలయాల సందర్శన, గ్రంథాలయాలకు విధిగా హాజరవ్వటం అలవరచు కోవాలని పలువురు వక్తలు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. 58 వ శాఖ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భం గా గురువారం తాళ్లపూడి గ్రంథాలయం లో ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రముఖులు సింహాద్రి జనార్ధన రావు అధ్యక్షత వహించగా, మానవత తాళ్లపూడి శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, గెడ్డం సాయిబాబా, ఉపాధ్యాయులు రాజశేఖర్, హనుమంత రావ్, రిటైర్డ్ ఎం.ఈ.ఓ అంజనేయులు, సురేష్, తదితరులు వేదిక నలంకరించారు. ప్రమోద్ కుమార్ గ్రంథాలయం పై వినిపించిన కవిత అందర్నీ అలరించింది. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థు లకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. విజేతలకు బహుమతులను స్పాన్సర్ చేసిన మానవత తాళ్లపూడి శాఖకు గ్రంథపాలకులు నరేష్ ధన్యవాదములు తెలియ చేశారు.



# బీహార్ సీఎంగా నితీశ్ ప్రమాణం

101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ’సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

# శ్రీ రాఘవేంద్రుని సన్నిధిలో.. వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాక కమిటీ సభ్యులు వై.సీతారామీ రెడ్డి

**మంత్రాలయం, నవంబర్ 20 (నీలగిరి వార్త)**

మంత్రాలయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్రుని సన్నిధిలో అమవాస్య సందర్భంగా మంత్రాలయంలో కొలువుదీరిన గ్రామ దేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్న వైస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సభ్యులు వై. సీతారామిరెడ్డి అంతకు ముందు శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ.నరసింహ మూర్తి స్వామి వారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈయనతో పాటు రిటైర్డ్ తహసీల్దార్ వర్మ, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య శివ,రాము, రామాంజినేయులు,అంజి తదితరులు పాల్గొన్నారు.



# ఎఐ మార్ఫింగ్ ఫోటోలతో నష్టం ఆందోళన వ్యక్తం చేసిన నటి కీర్తి సురేశ్



తన పేరుతో ఆన్‌లైన్‌లో సర్కులేట్ అవుతున్న ఎఐ మార్ఫింగ్ చిత్రాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది అగ్ర కథానాయిక కీర్తి సురేష్. డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా రూపొందించబడిన ఈ నకిలీ ఫోటోలు తనను మానసికంగా బాధిస్తున్నాయని కీర్తి తెలిపింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.మార్ఫింగ్ చిత్రాలు నా మనసుకి చాలా బాధ కలిగించడమే కాకుండా.. చాలా విసుగు పుట్టిస్తున్నాయి. ఈ కృత్రిమ మేధస్సుతో క్రియేట్ నకిలీ చిత్రాలు ఎంత నమ్మేలా ఉన్నాయంటే వాటిని చూసినప్పుడు నిజంగానే నేను అలా ఫోజు ఇచ్చానా? అని తనకు తాను ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చిందని కీర్తి పేర్కొన్నారు. ఇది ఎఐ సాంకేతికత ఎంత ప్రమాదకరంగా మారిందో తెలియజేస్తుందని కీర్తి తెలిపారు. ఎఐ సాంకేతికత సామర్థ్యాలు నానాటికీ పెరుగుతున్నాయని వీటిని నియంత్రించడం కష్టంగా మారుతోందని కీర్తి సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తమ అనుమతి లేకుండా తమ ఇమేజ్‌లను దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని. ఈ సమస్య కేవలం సినీ పరిశ్రమకు మాత్రమే పరిమితం కాలేదని సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ఉండే ఎవరికైనా ఇది ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని కీర్తి హెచ్చరించారు. ఇక కీర్తి సురేష్ ఆవేదనకు మద్దతుగా నటి ఆండ్రియా జెరెమియా కూడా ఎఐ వల్ల కలిగే నష్టాల గురించి మాట్లాడారు. నటులకే కాదు, సామాన్య ప్రజలకు కూడా ఎఐ సమస్యగా మారుతోంది. రష్మిక మందన్న, సమంత వంటి పలువురు నటీమణులు కూడా ఇలాంటి డీప్‌ఫేక్ లేదా మార్ఫింగ్ చిత్రాల బారిన పడ్డారు. ఇప్పుడు కీర్తి సురేష్ కూడా దీనిపై గళం విప్పడం, ఎఐ దుర్వినియోగం పై మరింత కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

## నేడు థియేటర్లలోకి అల్లరి నరేశ్ 12ఎ రైల్వే కాలనీ




టాలీవుడ్ యాక్టర్ అల్లరి నరేశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న థ్రిల్లర్ ప్రాజెక్ట్ '12ఎ రైల్వే కాలనీ'. నాని కాసరగడ్డ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో డాక్టర్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ చిత్రం 21న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అల్లరి నరేశ్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది.కాగా ఈ సస్పెన్స్ థ్రిల్లర్ ఇంకా థియేటర్లలోకి రాకముందే ఓటీటీ పార్ట్‌నర్‌ను ఫిక్స్ చేసుకుంది. ఈ మూవీ ఓటీటీ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియో భారీ మొత్తానికి దక్కించుకున్నట్టు టాలీవుడ్ సర్కిల్ సమాచారం. థియాట్రికల్ రన్ తర్వాత మేకర్స్ ఓటీటీ రిలీజ్ డేట్‌పై క్లారిటీ ఇవ్వనున్నారు. 12ఎ రైల్వే కాలనీలో సాయికుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. శ్రీనివాస సిల్వర్ స్ర్కీన్ బ్యానర్‌పై శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్న ఈ మూవీకి 'పొలిమేర', 'పొలిమేర 2' ఫేం డాక్టర్ అనిల్‌విశ్వనాథ్ కథ, స్కీన్‌ప్లే, సంభాషణలు సమకూరుస్తున్నారు. క్కువగా కామెడీ సినిమాలెందుకు చేయడం లేదని ప్రమోషన్స్‌లో అల్లరి నరేశ్‌ను ప్రశ్నించగా .. దీనికి అల్లరి నరేశ్ స్పందిస్తూ.. కామెడీ సినిమాలు తీయాలంటే ఇప్పుడు చాలా కష్టతరమైన పరిస్థితులు ఉన్నాయి. మేం ఒకవేళ ఇప్పుడు కితకితలు చేస్తే.. బాడీ షేమింగ్‌తో సినిమాను పక్కన పెట్టేస్తారు. ఇప్పుడు కొన్ని విషయాలు చాలా సున్నితంగా మారాయి. కొంతమంది మనోభావాలు దెబ్బతినే అవకాశముంది. ఈ రోజుల్లో మనం కలర్, బరువుతోపాటు ఇతర సున్నిత అంశాలపై మాట్లాడకూడదన్నాడు. ప్రేక్షకుల అభిరుచి ప్రతీ పది సంవత్సరాల కోసారి మారుతూ వస్తుంది. నేను గతంలో రైమింగ్ డైలాగ్స్, కౌంటర్స్‌తో సాగేకామెడీ సినిమాలు చేసేవాడిని. సుడిగాడు స్పూఫ్ సినిమా.ప్రేక్షకులు కూడా ప్రతీ కంటెంట్‌పై స్పూఫ్స్ చేస్తూ వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. జోకులు ఖచ్చితంగా ఆర్గానిక్‌గా ఉండాలి. వాటిని సోషల్ మీడియా మీమ్స్‌ను నుంచి అస్సలు కాపీ చేయొద్దు. జనాలు ఇప్పుడు ఆర్గానిక్‌గా ఉండే సెన్సిబుల్ కామెడీని ఆశిస్తున్నారని చెప్పుకొచ్చాడు అల్లరి నరేశ్.



## జయకృష్ణ మూవీకి జివి ప్రకాశ్ సంగీతం

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేశ్ బాబు తనయుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెలిసిందే. జయకృష్ణను హీరోగా పరిచయం చేస్తూ ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ సమర్పణలో 'జెమినీ' కిరణ్ మూవీని ప్రొడ్యూస్ చేస్తున్నారు. దీనికి 'ఆర్.ఎక్స్. 100' ఫేమ్ అజయ్ భూపతి దర్శకుడు. అజయ్ భూపతి 'ఆర్.ఎక్స్. 100' తర్వాత 'మహాసముద్రం', 'మంగళవారం' చిత్రాలను రూపొందించారు. దర్శకుడిగా ఇది ఆయనకు నాలుగో సినిమా. జయకృష్ణ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో అతని సరసన ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ హీరోయిన్ గా నటిస్తోంది. గతంలో రవీనా టాండన్ పలు తెలుగు చిత్రాలలో హీరోయిన్ గా చేసింది. రాషాకు మాత్రం ఇదో తొలి తెలుగు సినిమా. ఇక తాజాగా ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ కుమార్ ను సంగీత దర్శకుడిగా ఎంపిక చేసినట్టు మేకర్స్ తెలిపారు.అజయ్ భూపతి గతంలో దర్శకత్వం వహించిన సినిమాలకు చైతన్ భరద్వాజ్, అజనీశ్ లోకనాథ్ సంగీతం అందించారు. జీవీ ప్రకాశ్ కుమార్‌తో అజయ్ భూపతి వర్క్ చేయడం ఇదే మొదటిసారి. గడిచిన 19 సంవత్సరాలలో జీవీ ప్రకాశ్ కుమార్ వందకు పైగా సినిమాలకు సంగీతాన్ని అందించాడు. తెలుగులోనూ పలు చిత్రాలకు స్వరాలు సమకూర్చాడు. అయితే జయకృష్ణ హీరోగా పరిచయం కాబోతున్న సినిమాకు అతను సంగీతాన్ని అందించడం ప్రత్యేకతను సంతరించుకుంది. మరి ఈ సినిమా ఏ స్థాయిలో మ్యూజికల్ హిట్ గా నిలుస్తుందో చూడాలి.



## రజనీకి హెచ్‌టి అత్యున్నత గౌరవం 50 ఏళ్ల సినీ ప్రస్థానంపై ఫ్రంట్ పేజీలో ఫోటో

అగ్ర కథానాయకుడు రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కింది. ప్రముఖ ఆంగ్ల పత్రిక హిందుస్థాన్ టైమ్స్ ఫ్రంట్ పేజీలో ఆయన ఫొటోను ముద్రించారు. ఈ పత్రిక స్థాపించిన వందేళ్లలో ఇలా ఒక పేజీ మొత్తం హీరో ఫొటోను ముద్రించడం తొలిసారి కావడం విశేషం. రజనీకాంత్ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హిందుస్థాన్ టైమ్స్ తలైవాను ఇలా గౌరవించింది. సినీ ఇండస్ట్రీని ఎంతో ప్రభావితం చేసిన వ్యక్తికి ఇలాంటి గౌరవాన్ని కల్పించడం ఆనందంగా ఉందని పత్రిక పేర్కొంది. నవంబర్ 19న పేపర్‌లో రజనీ ఫొటో చూసి పాఠకులు ఆశ్చర్యపోయారు. ఇది ఆయనకు ఇచ్చిన గొప్ప గౌరవం అంటూ ఆనందం వ్యక్తంచేశారు. దీనిపై రజనీకాంత్ కూడా స్పందించారు. అద్భుతమైన సర్‌ప్రైజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తన హృదయం ఆనందంతో నిండిపోయిందన్నారు. తనపై చూపుతోన్న ప్రేమాభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. 1975లో 'అపూర్వ రాగంగళ్'తో సినీ రంగప్రవేశం చేసిన రజనీకాంత్ ఎన్నో హిట్ సినిమాల్లో నటించి తన స్టైల్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.